

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

శ్రీకాకుళం సంపుటి : 60 సంచిక : 305 • పేజీలు : 8+8 • శనివారం 27 జూలై 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


## అంతరిక్షంలోనే సునీతా విలియమ్స్

**- తిరుగు ప్రయాణంపై స్పష్టత ఇవ్వని నాసా**



**టెక్సాస్,జూలై 26 :** అమెరికా-భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ ఇంకా అంతరిక్ష కేంద్రంలోనే ఉన్నారు. ఆమె రాక మరింత ఆలస్యం అవుతున్నది. ఇప్పటికే ఆమె తిరుగు ప్రయాణం నెల రోజుల ఆలస్యమైంది. తిరిగి భూమికి వచ్చే బోయింగ్ వ్యోమనౌకలో సమస్యలు తలెత్తడంతో.. ఆస్ట్రోనాట్ సునీతా మిగతా 7లో

## సుల్తాన్‌పూర్ కోర్టుకు రాహుల్



**న్యూఢిల్లీ,జూలై 26 :** కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేడు ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ కోర్టుకు హాజరయ్యారు. కేంద్రమంత్రి అమిత్‌షాపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపిస్తూ బీజేపీ నేత విజయ్ మిశ్రా దాఖలు చేసిన పరువు నష్టం కేసుకు సంబంధించిన విచారణ నేపథ్యంలో ఆయన నేడు కోర్టుకు వచ్చారు. ఈ సందర్భంగా రాహుల్ తరపు న్యాయవాది కాశీ ప్రసాద్ మిగతా 7లో

## తగ్గుతున్న బంగారం ధరలు

**- బడ్జెట్ తరువాత ఐదువేల వరకు తగ్గింపు**

**- కొనుగోళ్లు పెరిగాయంటున్న వ్యాపారులు**



**న్యూఢిల్లీ,జూలై 26 :** దేశీయంగా బంగారం ధరలు భారీగా తగ్గుముఖం పట్టడంతో కొనుగోళ్లు కూడా పెరుగుతున్నాయి. కస్టమ్స్ డ్యూటీ తగ్గింపు తర్వాత ఆభరణాల కొనుగోలుకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. దీపావళి, దంతేరస్ వంటి పండగలు, వివాహాది శుభకార్యాలు మిగతా 7లో



# పాక్‌కు మోదీ హెచ్చరికలు

## కార్గిల్ అమరులకు మోదీ నివాళి

- సైనికుల త్యాగాలను దేశం మరవదు
- ఉగ్రవాదులను సమూలంగా పెకిలిస్తాం
- షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు శ్రీకారం
- గతంలో పాకిస్థాన్ పాల్పడిన వికృత ప్రయత్నాలు విఫలం
- చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదు
- కశ్మీర్ అభివృద్ధి కోసం ఎలాంటి సవాళ్లనైనా సిద్ధం
- దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన సైనికులు చిరకాలం గుర్తుండిపోతారు..
- సామాన్యుడిగా సైనికుల మధ్య ఉండే నాకు దక్కిన అదృష్టం
- ఆర్టికల్ 370ని రద్దు చేసి ఆగస్టు 5వ తేదీ నాటికి అయిదేళ్లు..
- సైనికుల త్యాగాలకు యావత్ భారతావని ఎప్పటికీ రుణపడి ఉంటుంది..



**లద్దాఖ్,జూలై 26 :** దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన సైనికుల త్యాగాలకు యావత్ భారతావని ఎప్పటికీ రుణపడి ఉంటుందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. కార్గిల్ 25వ విజయ దివస్ ను పురస్కరించుకుని శుక్రవారం ఆయన లద్దాఖ్ వెళ్లారు. ద్రాస్‌లోని యుద్ధ స్మారకాన్ని సందర్శించి అమర జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్‌పై విరుచుకు పడ్డారు. ఉగ్రవాదాన్ని సమూలంగా పెకిలిస్తామని దాయాది దేశాన్ని మరోసారి గట్టిగా హెచ్చరించారు. గతంలో పాకిస్థాన్ పాల్పడిన వికృత ప్రయత్నాలు విఫలమయ్యాయి. అయినా, చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదు సరికదా.. ఉగ్రవాదం, ప్రాక్సీ వార్‌తో ఇంకా మనపై కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. ఈ రోజు నేను మాట్లాడే మిగతా 7లో



# వరద బాధితుల్ని ఆదుకుంటాం

- పెట్టుబడులకు చిరునామాగా ఆంధ్రప్రదేశ్
- రూ.1667 కోట్లలో పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి..
- పోలవరం కోసం రూ.11,762 కోట్లు కేటాయించాం
- టిడిపి కొనసాగివుంటే 2021 కల్లా పోలవరం పూర్తయ్యేది
- జగన్ రూ.9.74 లక్షల కోట్ల అప్పులు చేసి పెట్టారు
- ఆర్థిక అవకతవకలపై చంద్రబాబు శ్వేతపత్రం విడుదల

**అమరావతి, జూలై 26 (ఆంధ్రపత్రిక):** విభజిత ఎపిలో 2014-19 మధ్య పెట్టుబడులకు చిరునామాగా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపామని సీఎం చంద్రబాబు అన్నారు. పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించామని.. రూ.16లక్షల కో ట్లకు ఎంవోయూలు కుదుర్చుకున్నామని చెప్పారు. రూ.5లక్షల కోట్లతో పరిశ్రమల ఏర్పాటుకు పనులు ప్రారంభమయ్యాయని మిగతా 7లో

# మహనీయుల ఆదర్శాలను అనుసరించాలి

- మహనీయుల జీవితాలే మనజాతికి ఆదర్శం
- మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబు



**న్యూఢిల్లీ, జూలై 26 :** అరవిందఘోష్ వంటి మహనీయుల ఆదర్శాలను అనుసరించాలని తద్వారా మన భరత జాతిని ఔన్నత్యశిఖరాలకు చేర్చాలని మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబు అన్నారు. ఢిల్లీలోని యన్ యమ్ డి సి కన్వెన్షన్ సెంటర్లో జరుగుతున్న మిగతా 7లో



# ప్రజల కోసమే పోరాడాలి

- ప్రతిపక్ష హోదా కోసం పదేళ్లు వేయిట్ చేయాల్సిందే..
- జగన్..ప్రజా సమస్యలపై చర్చించాలి
- మంత్రి పయ్యావుల కేశవ్

7లో

# ఎపిలో కొనసాగుతున్న అరాచకాలు

- రాష్ట్ర అప్పులపై సీఎం చంద్రబాబు అబద్ధాలు
- 52 రోజులుగా దాడులు, అత్యాచారాలు, ఆస్తుల ధ్వంసం
- లెక్కలు చూపాల్సి వస్తుందనే బడ్జెట్ పెట్టడం లేదు
- శ్వేత పత్రాలతో మభ్య పెట్టే యత్నం
- తప్పుడు ప్రచారాలతో తప్పుదోవ పట్టించే ప్రయత్నం
- మీడియా సమావేశంలో మాజీ సిఎం జగన్



**అమరావతి,జూలై 26 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర అప్పులపై సీఎం చంద్రబాబు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ ఆరోపించారు. శుక్రవారం తాడేపల్లిలోని తన మిగతా 7లో

# జగన్ వ్యాఖ్యలు దారుణం



- రెడ్‌బుక్ తెరవక ముందే ఢిల్లీలో గగ్గోలు..
- అదేదో అసెంబ్లీకి వచ్చి చేస్తే..సమాధానం ఇచ్చేవాళ్లం
- మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం

**అమరావతి,జూలై 26 (ఆంధ్రపత్రిక):** ఇంకా రెడ్ బుక్ తెరవక ముందే జగన్ ఢిల్లీ దాకా వెళ్లి గగ్గోలు పెడుతున్నారంటూ మిగతా 7లో

# ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం

- ఆ 36 మంది వివరాలు ఎందుకు ఇవ్వట్లేదు జగన్?
- పోలీసు వ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు
- హోంమంత్రి అనిత



**అమరావతి, జూలై 26 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ నాయకులు సహా ఆ పార్టీ సానుభూతిపరులపై ఎక్కడా. ఉద్దేశపూర్వకంగా దాడులు జరగట్లేదని ఏపీ మిగతా 7లో

# ధరణి సమస్యలపై లోతుగా అధ్యయనం



- భవిష్యత్‌లో సమస్యలు తలెత్తకుండా నిర్ణయం
- ప్రజాభిప్రాయంతో పాటు...అఖిలపక్షంలో చర్చ
- అసెంబ్లీలోనూ చర్చించిన తరవాత మార్పులు
- అధికారులతో సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

**హైదరాబాద్,జూలై 26 (ఆంధ్రపత్రిక):** ధరణి సమస్యల పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయాలని అధికారులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ధరణి సమస్యల పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయడం ద్వారా మిగతా 7లో



# డివైడర్లపై ఫ్లెక్సీలు తొలగించాలి

- డ్రెయిన్లలో పూడికలు తీయండి
- డయేరియా వంటి అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు
- అధికారులకు మంత్రి నారాయణ ఆదేశాలు

**అమరావతి, జూలై 26 (ఆంధ్రపత్రిక):** కార్పొరేషన్ల పరిధిలో రోడ్డు డివైడర్లపై ఉండే ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలని ఏపీ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ మిగతా 7లో

# టీచర్,పట్టభద్ర ఎమ్మెల్సీ ఓట్ల నమోదు



- ప్రకటన జారీచేసిన ఎన్నికల సంఘం
- తాజా ఓటర్ల జాబితాకు రూపకల్పన
- 2024 డిసెంబరు 30 నాటికి తుది ఓటర్ల జాబితా
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్

**అమరావతి, జూలై 26 (ఆంధ్రపత్రిక):** తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి తాజా ఓటర్ల జాబితా రూపకల్పనకు ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేసింది. ఈసీ ఆదేశాలమేరకు 2024 నవంబరు 1 నాటికి మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన అబ్దుల్ కలామ్

అబ్దుల్ కలామ్.. ఈ పేరు తెలియని భారతీయుడు ఉండడంటే ఆశ్చర్యం లేదు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఆయన. ఓ మధ్య తరగతి కుటుంబంలో జన్మించి.. నిరంతర శ్రమతో ఉన్నత శిఖరాలు అధిరోహించిన ఆయన జీవిత ప్రస్థానం నిజంగా అద్భుతం. దేశం కోసం పెళ్లి చేసుకోకుండా బ్రహ్మచారిగా ఉండిపోయిన ఆయన జీవితం ఆదర్శం. అనితర సాధ్యమైన విజయాలను తన ఖాతాలో వేసుకోవడం గొప్పతనం. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి సేవలందించిన కలాం. హార్ట్ స్టంట్ రూపొందించడం లోనూ పాత్ర పోషించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం. భారతదేశంలో ఉన్న అతికొద్దిమంది గొప్ప శాస్త్రవేత్తల్లో ఏపీజే అబ్దుల్ కలాం ఒకరు. ఆయన జయంతి ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకుంటారు. అబ్దుల్ కలాం తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరం లో ఒక ముస్లిం కుటుంబంలో 1931 అక్టోబర్ 15న జన్మించాడు. తండ్రి పేరు జైనలబుద్దీన్ మరాకాయర్, తల్లి పేరు అషియమ్మా జైనబుల్బుద్దీన్. అబ్దుల్ కలాం పూర్తి పేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం ఆర్థికంగా వెనుకబడిన, కుటుంబానికి సహాయం చేయడానికి చిన్న వయసు లోనే న్యూస్ పేపర్లు వేసేవాడు. రామేశ్వరానికి కొద్ది దూరంలో ఉన్న రామనాథపురంలో స్కెచ్ మెట్రిక్యులేషన్ స్కూల్లో పదో తరగతి వరకు చదువు కున్నాడు. చదువు అంత అంత మాత్రమే అయినప్పటికీ నేర్చుకోవాలనే తపన ఎక్కువగా ఉండేది. స్కూల్లోనే ఉపాధ్యాయుడు ఒకసారి సముద్రపు ఒడ్డుకు తీసుకువెళ్లి పక్షి ఎలా ఎగురుతుందో చూపించాడు. అప్పటి నుండి కలాం కూడా పక్షిలా ఎగరాలనుకున్నాడట. ఎలాగైనా పైలెట్ కావాలని అనుకున్నాడు. తరువాత తిరుచ్చిలో సెయింట్ జోసెఫ్ కళాశాలలో డిగ్రీ పట్టా పొందాడు. కలాం తన చిన్ననాటి కోరిక నిజం చేసు కోవడానికి మద్రాసులోని ఎన్ఐటీల్లో చేరాడు. ఐతే ఇన్స్టిట్యూట్ లో చేరాలంటే వెయ్యి రూపాయలు ఫీజు కట్టాల్సి వచ్చింది. కానీ ఆయన తండ్రి దగ్గర లేనపుడు కలాం అక్క తన రెండు గాజులు అమ్మి ఫీజ్ కట్టింది. ఎలాగైనా బాగా చదివించాలని ఉన్నతమైన స్థానంలో చూడాలని తన కుటుంబ సభ్యులు పడుతున్న కష్టాన్ని తన మీద వాళ్లకు నమ్మకాన్ని చూసి చలించి పోయాడు. చివరకు స్కాలర్షిప్ సహాయంతో ఎం ఐ టి లో ఎరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తి చేయగా, అందులో నాటికల్ ప్రవేశ పరీక్షల్లో 8 ఉద్యోగాలు ఉంటే తనకు 9వ స్థానం రావడంతో తృటిలో పైలెట్ అయ్యే అవకాశాన్ని కోల్పోయాడు. కలాం తన చిన్ననాటి కల చేజారి పోయింది. 1960 కలాం డీఆర్డీఓ లో ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్ లో శాస్త్రవేత్తగా చేరారు. అక్కడ భారత సైన్యం కోసం ఒక ఓవర్ క్రాఫ్ట్ డెవలప్ చేయడం ఆయన పని. కొన్ని రోజులకి ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ నుండి కలాం కి ఇంటర్వ్యూకు రమ్మని పిలుపు వచ్చింది. ఇప్పుడు దీనినే ఇస్రోగా పిలుస్తున్నారు. ప్రొఫెసర్ విక్రం సారాభాయ్ ఇంటర్వ్యూ చేశారు. అలా కలాం రాకెట్ ఇంజినీరుగా సెలక్ట్



అయ్యారు. విక్రం సారాభాయ్, కలాం కలిసి ఇస్రో ను ఎంతగానో అభివృద్ధి చేశారు. 1962లో భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోలో చేరి, ఇతర శాస్త్రవేత్తలతో కలసి అనేక కృత్రిమ ఉపగ్రహాలను విజయ వంతంగా ప్రయోగించారు. రోహిణి ఉపగ్రహాన్ని జూలై 1980లో విజయవంతంగా భూమి సమీప కక్ష్యలోకి వదిలిన భారత దేశపు తొలి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనంని అభివృద్ధి చేయడంలో ప్రాజెక్టు డైరెక్టరుగా ఆయన కృషి ఎంతో ఉంది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం. క్రమంలో ఆరు నెలలపాటు రాకెట్ లాంచింగ్ టెక్నిక్ మీద ట్రైనింగ్ కోసం అమెరికాలోని "నాసా" వెళ్లే అవకాశం దక్కింది. భారత్ నుండి అంతరిక్షంలోకి శాటిలైట్ పంపాలనేది ప్రొఫెసర్ సారాభాయ్ కోరిక. శిక్షణ పూర్తి అయిన తర్వాత కలాం... సారాభాయ్ మరియు సతీష్ సహకారంతో "రోహిణి" అనే శాటిలైట్ ని అంతరిక్షంలోకి పంపడానికి ఎస్ఎల్వి-3 అనే రాకెట్ ని అభివృద్ధి చేశారు. దేశంలోని ప్రజలందరికీ ఎస్ఎల్వి-3 మీదే కళ్ళు ఉన్నాయి. కలాంతో పాటుగా అక్కడ ఉన్న ఎంతోమంది కష్టపడి నిర్మించిన 22 మీటర్ల పొడవైన ఎస్ఎల్వి-3 లాంచ్ అయింది. 315 సెకండ్ తర్వాత సెకండ్ స్టేజ్ పేలిపోయి సముద్రంలో కుప్పకూలి పోయింది. కలాంకు ఏదో తెలియని ఆవేదన. దేశ ప్రజల అందరి కళ్లు ఆవిరై పోయాయి. మళ్ళి తిరిగి 1980 2 వ ఎస్ఎల్వి-3 రెడీ చేశారు. మొదటి దాని లాగానే ఇది కూడా ఫెయిల్ అవుతుందని వ్యాఖ్యానించారు. 18 జూలై 1980 లో ఎస్ఎల్వి-3 రోహిణి విజయ వంతంగా ప్రవేశ పెట్టింది..అంతరిక్షం లోకి శాటిలైట్ ని పంపగలిగే కెపాసిటీ ఉన్న దేశాల లిస్టులో భారతదేశం కూడా చేరింది. భారత అంతరిక్ష ప్రయోగాలు పునాదులు పడ్డాయి. ఆ నాటి ప్రధానమంత్రి గాంధీ ఫోన్ చేసి ప్రత్యేకంగా అభినందించారు. ఆ తర్వాతి సంవత్సరం 1981లో కలాంకు పద్మభూషణ్ అవార్డు దక్కింది.

ఆ తరవాత మన ఆర్మీ కోసం అగ్ని, పృథ్వి, నాగ్, ఆకాశ్ త్రిశూల్ వంటి శక్తివంతమైన మిస్సైల్ లు తయారు చేసి మన దేశాన్ని ఎవరి మీద ఆధారపడని ఒక శక్తివంతమైన దేశంగా మార్చారు. అందుకే కలాంను మిసైల్ మాన్ అంటారు. ఆయన నాయకత్వంలో ఇస్రో ఎంతో అభివృద్ధి చెందింది. 1982లో, ఆయన డీఆర్డీవో డైరక్టరుగా తిరిగి బాధ్యతలు చేపట్టి గైడెడ్ మిస్సైల్స్‌పై దృష్టి కేంద్రీకరించారు. అగ్ని, పృథ్వి, క్షిపణి మిస్సైళ్ళ అభివృద్ధి చేసి ప్రయోగించడంలో కీలక పాత్ర పోషించారు. అంటే దేశానికి తొలి మిస్సైల్‌ను అందించిన ఘనత ఆయనదే. అందుకే ఆయనకు "మిస్సైల్ మాన్" అనే పేరు కూడా వచ్చింది. ఆ తర్వాత జూలై 1992లో దేశ రక్షణ మంత్రికి సాంకేతిక సలహాదారుగా నియమితులయ్యారు. అలాగే, భారత ప్రభుత్వానికి ప్రధాన సాంకేతిక సలహాదారుగా కేబినెట్ హోదాలో కొనసాగారు. అబ్దుల్ కలాం కృషి ఫలితంగా 1998 లో పోఖ్రాన్- అణుపరీక్షలు విజయ వంతంగా పూర్తి చేయడం జరిగింది. ఈ అణు పరీక్షతో భారతదేశాన్ని అణ్వస్త్ర రాజ్యాల సరసన చేర్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగ స్వామిగా ఆయన్ను "మిస్సైల్ మాన్" అని పిలుస్తారు. 1898లో వాజ్ పేయి ప్రధానమంత్రి సమయంలో అమెరికన్ శాటిలైట్స్ కి దొరకకుండా "పోక్రాన్" అనే ప్రదేశంలో "ఆపరేషన్ శక్తి" అనే పేరుతో విజయవంతంగా న్యూక్లియర్ టెస్ట్ చేయడంలో కలాం పాత్ర ఎంతగానో వుంది.గత ఎన్డీయే ప్రభుత్వ హయాంలో వాజ్‌పేయి ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో అంటే 2002 జూలై 18వ తేదీన భారత రాష్ట్రపతిగా ఎన్నిక కాగా, జూలై 25న రాష్ట్రపతి భవన్‌లో అడుగు పెట్టారు. ఆయనకు నాటి ఎన్డీయే మిత్ర పక్షాలతో పాటు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు ఇవ్వడంతో 90 శాతానికి పైగా ఓట్ల మెజార్టీతో రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. అబ్దుల్ కలాం మన దేశానికి ఏ రాజకీయ అనుభవం లేకుండా పదకొండవ రాష్ట్రపతిగా ఎన్నికైన జ్ఞాని. కలాం సమయంలో ఎక్కవ మందిని కలుసుకున్న రాష్ట్రపతిగా, పీపుల్స్ ప్రెసిడెంట్ అని అంటారు. అబ్దుల్ కలాం గారు పెళ్లి చేసుకోలేదు. అంతేకాదు, వైద్య రంగంలో పోలియో బాధితుల కోసం, తేలికపాటి పరికరాల రూపకల్పన చేయడానికి ఎంతో కృషి చేశారు. భారత ప్రభుత్వం "భారతరత్న"' "పద్మ విభూషణ్", "పద్మభూషణ్" పురస్కారాలతో గౌరవించింది. అబ్దుల్ కలాం పూర్తిగా శాకాహారి. మద్యపాన వ్యతిరేకి. బ్రహ్మచారి. మత ఘర్షణలను నిరసించే శాంతి కాముకుడిగా పేరు గడించారు. ఈయన వింగ్స్ ఆఫ్ ఫైర్, సైంటిస్ట్ టు ప్రెసిడెంట్ వంటి అనేక పుస్తకాలను రచించారు. 84 సంవత్సరాల వయసులో జూలై 27, 2015 సోమవారం సాయంత్రం షిల్లాంగ్‌లోని ఏఐఎంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ అబ్దుల్ కలాం మధ్యలో కుప్పకూలి పోయి, స్థానిక బెథాని ఆస్పత్రికి తరలించబడి, 45 నిమిషాల వ్యవధిలోనే కన్నుమూశారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# 108 అడుగుల ఆదిశంకరుడు

అమెరికాలోని అట్లాంటాలో 108 అడుగుల ఆదిశంకరాచార్య విగ్రహం స్థాపించడానికి ప్రణాళికలు జరుగుతున్నాయి.మన తెలుగువారైన మోచర్ల శశిభూషణ్ ఈ మహాని ర్మాణా నికి మూలస్థంభంగా నిలుస్తున్నారు.500 ఎకరాల స్థలాన్ని ఇప్పటికే సేకరిం చారు.అఖండ భారతఖ్యాతిని అఖండ జ్యోతిగా వెలిగించే అపురూప నిర్మాణాలు ఎన్నో ఇక్కడ రూపుదాల్చుకోనున్నాయి.అందులో శంకరాచార్య విగ్రహం ప్రధాన ఆకర్షణగా నిలువనుంది.ఈ విగ్రహాన్ని ఎలా నిర్మాణం చెయ్యాలనే అంశంపై పరిశోధనలు జరుగు తున్నాయి.ఈ విగ్రహ నిర్మాణానికి సుమారు 200 కోట్ల రూపాయలు కావాల్సివస్తుందని లెక్కలు వేస్తున్నారు.పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సివుంది.అత్యంత త్వరలోఆ అద్భు తం ఆవిష్కరణ కానుం ది.మన పీఠాధిపతులు,ప్రధానమంత్రి,దేశాధినేతల సమక్షంలో ఈ మహోత్సవం జరపాలని నిర్వాహకులు భావిస్తున్నారు.అమెరికా ప్రభుత్వం నుంచి కూడా మంచి సహకారం అందుతున్నట్లుగా శశిభూషణ్ మాటలు బట్టి తెలుస్తోంది. అమె రికాలో నివసిస్తున్న మన భారతీయలే కాక,అమెరికన్లు మొదలు మిగిలిన దేశస్థులు ఎందరో ఈ మహాయజ్ఞంలో భాగస్వామ్యులు కావడానికి సిద్ధపడడం శుభ పరిణామం. కుర్తాళ పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానంద భారతీస్వామి ఆశీస్సులతో ఈ ప్రాజెక్టుకు ప్రారం భించినట్లు సమాచారం.ఈ 500 ఎకరాల ప్రాంగణంలో దేవాలయాలు,యోగా కేంద్రా లు,సంప్రదాయ వ్యవసాయ క్షేత్రాలు,గోశాలలు,ఆరోగ్య నిలయాలు,64 కళల స్వరూ పాలు, వేద విద్యా భాండాగారాలు మొదలైన భారతీయ ప్రతిరూపాలు ఎన్నో దర్శనం కాను న్నాయి.ఈ ప్రాజెక్టు విలువ 3 వేల కోట్ల రూపాయల వరకూ వుంటుందని అంచనా వేస్తున్నారు.ఈ తరుణంలో ఆదిశంకరాచార్యులప్రాభవాన్ని, ప్రభావాన్ని ఒకసారి తలుచుకుందాం.భారతీయ సంప్రదాయంలో ముగ్గురిని 'జగద్గురువులు'గాభావించి గౌరవించి పూజిస్తారు.ఒకరు సాక్షాత్తు శ్రీకృష్ణ పరమాత్మ.రెండవవారు వ్యాస భగవా నుడు.మూడోవారు ఆది శంకరాచార్యులు.వీరిలో శ్రీకృష్ణుడు దైవం,వ్యాసుడు మహర్షి, ఆదిశంకరుడుతత్త్వవేత్త.ఆది శంకరాచార్యుడిని అపర శంకర స్వరూపంగా అభివర్ణిస్తారు. ప్రపంచవ్యాప్తంగాహిందూ మతాన్ని ఉద్ధరించినఈ మనీషామూర్తిని వర్ణించాలంటే మాటలు సరిపోవు.ఆ ప్రతిభజగదాశ్చర్యకరం.ఆ బోధనలుజగదానందకారకం."రెండు లేవు,అంతా ఒకటే" అంటూ అద్వైతసిద్ధాంతాన్ని ప్రతిపాదించిన తీరు,సమతను స్థాపిం చిన వైనంపరమాద్భుతం!ఆయన జనన,మరణ కాలాదులపై స్పష్టత లేకపోయినా,కేవలం కొన్ని వందల సంవత్సరాల క్రితం ఈ భూమిపై నడయాడిన దైవస్వరూపంగా విశ్వసి స్తారు.దేవభూమిగా మన్ననలుఅందుకున్న కేరళ రాష్ట్రంఈ మాననీయుని జన్మభూ మి.ఆర్యుల జన్మల గురించి ఎంచరాదని పెద్దల మాట.కేవలం 32 ఏళ్ళు మాత్రమే భౌతి కంగా ఈ భూమిపై నడయాడినా,అనంతకాలంలో నిలబడే సార స్వతాన్ని మనకుగొప్ప కానుకగా అందించి వెళ్లిపోయాడు.వందల ఏళ్ళనాడేఆసేతు శీతా చలం సంచరించి, విస్తృతంగా జ్ఞాన బోధ చేసిమానవాళి ఐక్యతకు పునాదులు వేశాడు. వేదమయమైన వ్మాయానికి అద్భుతమైన వ్యాఖ్యలు రచించాడు. బ్రహ్మసూత్రాలు, ఉపని షత్తులు, భగవద్గీతకు ఆదిశంకరుడు చేసిన భాష్యం అమృత తుల్యం.హిందూ మతంలోని సౌందర్యాన్ని తాను దర్శించి మనకు దర్శనం చేయించాడు.ఈ ప్రస్థానంలో ఉపన్యాసాలు, చర్చలు, బోధనలు,రచనలు వంటిఅనేక మార్గాలను ఎంచుకున్నాడు.భరతభూమిలోని నాలుగు ప్రాంతాలలో నాలుగు విశిష్ట పీఠాలను స్థాపించాడు.సనాతన హిందూ సంప్రదాయ పునరుద్దీపనకు ఆదిశంకరుడు చేసిన కృషి అనన్య సామాన్యం.ఈ మహనీయుని జీవితానికి సంబంధించి అనేక గాథలు ప్రచారంలో ఉన్నాయి.ఆ గాథలను పరిశీలిస్తే,ఆ విశేషాలు తెలుసుకుంటే పులకిత గాత్రులమవుతాము.కేరళలోనిపూర్ణానది ఒడ్డున ఉన్న కాలడిలో ఆర్యాంబ,శివగురులకు జన్మించినట్లు తెలుస్తోంది.వైశాఖ శుద్ధ పంచమి నాడు శివుని జన్మనక్షత్రమైన ఆరుద్ర నక్షత్రంలో జన్మించారని చెబుతారు.ఈ పుట్టు ప్రతిభావంతుడి విశేషాలు ఆశ్చర్యజనకాలు.జ్ఞాన దర్శనం,ప్రదర్శనం,కవితా ధార,ధారణ,గ్రాహ్యం అన్నీ అపూర్వమైనవే.ఆయన దివ్య మేధ నుంచి పుట్టిన స్తోత్రాలు సాక్షాత్తు శారదా గాత్రాలు. సౌందర్యలహరి,కనకధారాస్తవంవంటివి ఎన్నోగొప్ప ఉదాహ రణలుగానిలుస్తాయి.నర్మదా నదీ తీరంలోగోవింద భగవత్పాదులను దర్శనంచేసుకున్న శుభవేళ చెప్పిన'దశశ్లోకి'ని విన్నం తనే..దివి నుంచి భువికి దిగివచ్చిన సాక్షాత్తు శంకర స్వరూపంగా ఆదిశంకరుడిని భగవత్పా దులుదర్శించారు. గోవిందునికితొట్ట తొలిగా శంకరుడు పాదపూజ చేసి తన గురుభక్తిని చాటుకున్నారు.అలా గురుసేవకు,గురు - శిష్య పరంపరా సంప్రదాయానికి బీజం వేశాడు. తదనుగుణంగా గురు శుశ్రూష చేసి విద్యాభ్యాసం చేశాడు.అక్కడ నుంచి వారణాసి పయన మైఅనేక దివ్య జ్ఞానానుభూతులు పొందాడు. అక్కడే సదానందుడుఅనే బ్రహ్మచారి ప్రథమ శిష్యుడుగా దొరికాడు. గంగానదికి కాలకృత్యాలకు వెళ్తున్న సమయంలో చండాలుడు ఎదురైన వేళ చెప్పిన 'మనీషా పంచకం'పరమ రమణీయం.ఇవి కేవలం ఐదు శ్లోకాలు మాత్రమే.అలా పరమ శివుడు నుంచి కర్తవ్యబోధ పొందాడు.అక్కడ నుంచి బదరికి వెళ్ళాడు. అక్కడ జరిగిన పండిత గోష్ఠిఅద్భుతం. ఉపనిషత్తులకు, భగవద్గీతకు, బ్రహ్మసూ త్రాలకుభాష్యం ాశాడు.దీనినే'ప్రస్థానత్రయం' అంటారు .వ్యాసభగవానుడితో జరిగిన చర్చ అపురూపం.ఈ ప్రస్థానంలోఆదిశంకరుడికి అనేకమంది మహనీయులైన శిష్యులు కూడా ఏర్పడ్డారు.బౌద్ధ,జైన మత ప్రభావాలతో హిందూమతానికి కాస్త క్షీణదశ ఏర్పడిన క్రమంలో ఆదిశంకరాచార్యుడి అవతారంఅద్భుతమైన విజయాలను సనాతన హిందూ సంప్రదా యానికి అందిం చింది.శృంగేరి,ద్వారక,పూరి, జ్యోతిర్మఠంలో ఆయన స్థాపించినపీఠాలు ఆధ్యాత్మిక జ్ఞాన పీఠాలు గానేటికీ అఖండ జ్యోతులు వెలిగిస్తున్నాయి.లోకశంకరుడైన శంకరుని అవతారం సత్యం,శివం, సుందరం.

# రాజకీయ నాయకురాలు సంఘసేవకురాలు

# సంగం లక్ష్మీబాయమ్మ

రెండేళ్ళ వయసులో కన్నతల్లిని కోల్పోయిన దురదృష్టవంతురాలు. పదవ ఏటనే భర్తను కోల్పోయిన విధవరాలు. ఉన్నత విద్యలు అభ్యసించింది. గాంధీ మహాత్ముని ఆశయాలను ఆకళింపుచేసుకొంది. సైమన్ కమిషన్ గో బ్యాక్ అంటూ నినదించింది. ఉ ప్పు సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టయిన తొలి మహిళగా చరిత్రలో నిలిచింది. సహాయనిరాకరణోద్యమంలో పాల్గొని అరెస్టయింది. రాష్ట్రమంత్రిగా తొలి తెలుగు మహిళా మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించింది. పార్లమెంటు సభ్యురాలిగా వరుస విజయాలు సాధించింది. 14 ఏళ్ళపాటు యం.పి.గా కొనసాగింది. ఇలా ఎన్నో ప్రత్యేకతలకు, ప్రాధాన్యతగా నిలిచిన సంఘ సేవకురాలు సంగం లక్ష్మీబాయమ్మ.లక్ష్మీబాయమ్మ 1911 జూలై 27న జన్మించింది. నల్గొండ జిల్లాలోని ఘటకేశ్వర్ వీరి జన్మస్థలం. తల్లిదండ్రులు ఈమెకు పెట్టిన పేరు సత్యవతి. 1913లోనే తల్లిని కోల్పోయింది.1920లో వివాహమైంది. అప్పటికి ఆమె వయసు కేవలం తొమ్మిదేళ్ళు ఏడాదికే భర్తను కోల్పోయి విధవరాలయింది. తండ్రి రామయ్య నిశాని. సనాతనాచారాలు పట్టుకుని ప్రాకులాడే మనిషి. కూతుర్ని చదివించటానికి ఇష్టపడలేదు. చదివించే స్తోమతు కూడా ఆయనకు లేదు. అయితే మేనమామలు విద్యావంతులు. మేనకోడలిని చదివించాలనే తాపత్రయంతో లక్ష్మీ నారాయణ, లక్ష్మీ బాయమ్మలు నిర్వహిస్తున్న 'శారదా నికేతన్' అనే బాలికల పాఠశాలకు పంపారు. లక్ష్మీబాయమ్మ అత్తగారి ఇంటిపేరు ఆవుల. ఈమెకు తల్లిదండ్రులు పెట్టిన పేరు సత్యవతి. వివాహమైన వెంటనే సత్యవతి అనే పేరు బాగుండలేదని అత్తింటివారు లక్ష్మీబాయమ్మగా మార్చారు. నిజానికి లక్ష్మీబాయమ్మ ఇంటిపేరు కూడా సంఘం కాదు. సంఘం అనేది మేన మామల ఇంటిపేరు. శారదా నికేతన్లో చేరే సమయంలో తన ఇంటిపేరు సంగం అని రాయించి, అక్కడ ప్రవేశం పొందింది. శారదా నికేతన్లో చదువు ప్రారంభించిన లక్ష్మీబాయమ్మ తెలుగు, సంస్కృత భాషల్లో మంచిపట్టు సంపాయించింది. లలిత కళలు, దేశభక్తి గీతాలు కూడా శారదా నికేతన్లోనే నేర్చుకుంది.అప్పటికే ముమ్మరమైన స్వాతంత్రోద్యమంలో పాల్గొంది. 1928లో సైమన్ కమీషన్కి వ్యతిరేకంగా నినాదాలిచ్చింది.1930లో ఉప్పు సత్యాగ్ర



హంలో పాల్గొని అరెస్టయి, రెండేళ్ళ జైలుశిక్ష అనుభవించింది. అప్పటికి ఆమె వయసు 20 ఏళ్ళు మాత్రమే.ఆచంట రుక్మిణీ దేవి, దుర్గాబాయి దేశముఖ్ లాంటి దేశభక్తులతో లక్ష్మీబాయమ్మకు జైలులోనే పరిచయమైంది. జైలుశిక్ష అనుభవిస్తున్న కాలంలో హిందీ నేర్చుకోవటంతో పాటు, హిందీ భాషలో నిర్వహించే "సాహితి, విదుషి" లాంటి పరీక్షలు పాసైంది. 1932లో గాంధీజీ చేపట్టిన నిరాహారదీక్షలో కూడా పాల్గొని అరెస్టయింది. అటు తర్వాత శాసనోల్లంఘన ఉ ద్యమం విదేశీ వస్త్ర బహిష్కరణతో అరస్టుకావటం శిక్ష అనుభవించటం జరిగింది. 1933-38 మధ్యకాలంలో మద్రాసులో గడిపారు. ఆ కాలంలో చిత్రలేఖనంలో డిప్లమా చేశారు. ప్రయివేటుగా చదివి 1942లో డిగ్రీ పట్టా అందుకొంది 1946-47 మధ్యకాలంలో హైదరాబాదు రజాకార్ల దోపిడీలకు, దౌర్జన్యాలకు, అత్యాచారాలకు గురైన పీడత ప్రజలకు సేవలందించటం ప్రారంభించింది.సర్వోదయ నాయకుడు ఆచార్య వినోభాబావే భూదానోద్యమం ప్రారంభించి పోచంపల్లికి విచ్చేశారు. ఆ ఉద్యమంలో పాల్గొన్న తొలి మహిళగా గుర్తింపు పొందారు. 1952లో 'ఇందిర సదన్' స్థాపించారు. స్వాతంత్ర్య సమరయోధులు, విద్యాధాత, రాజకీయ నాయకులు కొండా వెంకటరెడ్డి ఇందిర సేవాసదన్క వ్యవస్థాపక అధ్యక్షులు కాగా, లక్ష్మీబాయమ్మ వ్యవస్థాపక కార్యదర్శి. స్త్రీ జనోద్ధరణకు ఈ సదన్ అనేక కార్యక్రమాలు నిర్వహించి మహిళలకు అండగా నిలిచింది. 2002లో దీని పేరు 'సంగం లక్ష్మీబాయి విద్యాపీఠం'గా మార్చారు.1952లో నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. అప్పటికి ఆంధ్రరాష్ట్రం ఏర్పడలేదు. తెలంగాణ జిల్లాలు హైదరాబాదు రాష్ట్రంగా కొనసాగుతుండేవి. హైదరాబాదు రాష్ట్రం ముఖ్యమంత్రిగా బూర్గుల రామకృష్ణారావు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆ మంత్రివర్గంలో లక్ష్మీబాయమ్మ విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. తొలి తెలుగు మంత్రిణిగా చరిత్రలో నిలిచారు. 1957 నాటికి జాతీయ రాజకీయాలవైపు దృష్టి సారించారు.1957లో వికారాబాద్ పార్లమెంటు స్థానం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.1962 నాటి ఎన్నికల్లో కూడా లక్ష్మీబాయమ్మ వికారాబాద్ నుంచే కాంగ్రెసు అభ్యర్థిగా గెలుపొందారు.1962 తర్వాత వికారాబాద్ నియోజకవర్గం రద్దయ్యింది.1962 నాటికి నియోజకవర్గం మారి మెదక్ నియోజక వర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించి, హ్యాట్రిక్ విజయాల మహిళా యం.పి.గా చరిత్ర సృష్టించారు.14 ఏళ్ళ పాటు పార్లమెంటులో ప్రజావాణి వినిపించారు.1971 తర్వాత రాజకీయాలను వైదొలగి ఇందిరా సేవాసదన్ కార్యక్రమాలకే పరిమిత మయ్యారు. నిర్వహణకే ఖర్చు చేశారు. భర్త ఆస్తులపై సుదీర్ఘకాలం కోర్టులో దావాలు కొనసాగాయి. కోర్టు తీర్పు ద్వారా లక్ష్మీబాయమ్మకు సంక్రమించిన ఆస్తులను కూడా ఇందిర సేవాసదనికి అప్పజెప్పారు. చివరిరోజుల్లో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూనే సేవాసదన్ కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహిస్తూ 1979 జూన్ 2న లక్ష్మీబాయమ్మ తనువు చాలించారు.

దాసరి ఆళ్వారస్వామి

# మరపురాని చిత్రాల దర్శకుడు "దుక్కిపాటి"

దుక్కిపాటి మధుసూదన రావు పేరు వినగానే అన్న పూర్ణ సంస్థ స్ఫురణకు వస్తుంది. దొంగరాముడు, తోడికోడళ్ళు, మాంగల్యబలం, వెలుగునీడలు, ఇద్దరుమిత్రులు, చదువుకున్న అమ్మాయిలు, డాక్టర్ చక్రవర్తి, పూలరంగడు వంటి ఎన్నో అపురూప చిత్రాలు అన్నపూర్ణ సంస్థ రూపొందించినవే..దుక్కిపాటి ఎన్నో అపురూప చిత్రాలను తెలుగువారికి అందించి, తెలుగు వారి గుండెల్లో తమ అన్నపూర్ణ సంస్థకు చెరగని స్థానం సంపాదించుకున్నారు.కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా పెయ్యేరు గ్రామంలో దుక్కిపాటి మధుసూదనరావు జూలై 27, 1917 న గంగాజలం, సీతారామస్వామి దంపతులకు జన్మించారు.వారిది సంపన్న వ్యవసాయ కుటుంబం. బందరు నోబుల్ కళాశాలలో బి.ఏ చదివారు. ఆంధ్రా యూనివర్సిటీ ఇంగ్లీష్ సబ్జెక్ట్ లో యూనివర్సిటీ గోల్డ్ మెడల్ సాధించారు.ముదినేపల్లిలో ఎక్సెల్సియర్ క్లబ్ కు కార్యదర్శిగా ఉంటూసాంఘిక నాటకాలు రాయించి ప్రదర్శింపజేసేవారు.ఈ పరంపరలో 1947లో విజయవాడ లో కళాపరిషత్తు నాటకాలను నిర్వహించి, ప్రముఖ హిందీచిత్ర ని ర్మాత, దర్శకుడు వి. శాంతారాంను ముఖ్యఅతిథిగా ఆహ్వానించి సత్కరించారు. అలాగే 1950లో కాకినాడలో కళాపరిషత్తు నాటకాలను నిర్వహించి బహుమతి ప్రదానోత్సవానికి ప్రముఖ రంగస్థల, సినీ నటులు పృద్విరాజ్ కపూర్ ని ఆహ్వానించి జయప్రదం చేశారు. 1952 వరకు అలా పరిషత్తు నాటకాలను నిర్వహిస్తూ మధుసూదనరావు నాటకరంగానికి విశిష్ట సేవలు అందజేశారు. ఈ ఆంధ్రనాటక కళాపరిషత్తు ద్వారా అనేకమంది కళాకారులు తమ ప్రతిభను నిరూపించుకొని సినీరంగం లో స్థిరపడ్డారు. వారిలో ఆచార్య ఆత్రేయ, డి.వి. నరసరాజు, పింగళి నాగేంద్రరావు, పినిశెట్టి, సావిత్రి, నిర్మల తదితరులు ముఖ్యులు. తరవాత మధుసూదనరావు దృష్టి సినిమారంగం మీద పడింది.ఆంధ్రనాటక కళాపరిషత్తుల నిర్వహణలో వుంటూనే తెలుగు సినిమారంగ ప్రముఖులతో మధుసూదనరావు సత్సంబంధాలు నెరపుతూ వచ్చారు.దుక్కిపాటి తల్లి చిన్నతనంలోనే కాలంచేస్తే మారుతల్లి అతణ్ణి పెంచి పెద్దచేసింది. ఆమె పేరు 'అన్నపూర్ణ'. అక్కినేని నాగేశ్వరరావు చైర్మన్ గా, తను మేనేజింగ్ డైరెక్టరుగా సెప్టెంబరు 10, 1951న తన మారుతల్లి అన్నపూర్ణ పేరుతో "అన్నపూర్ణా పిక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్" అనే సినీ నిర్మాణసంస్థను యేర్పాటు చేశారు. నవయుగ అధినేత కాట్రగడ్డ శ్రీనివాసరావు, టి.వి.ఎ. సూర్యారావు, కొరటాల ప్రకాశరావు డైరెక్టర్లుగా నియమితులయ్యారు. కళాదర్శకులు టి.వి.యస్. శర్మ అజంతా శిల్పానికి ధీటుగా ఉండేలా ధాన్యలక్ష్మి రూపంలో వుండే చిహ్నాన్ని సంస్థ 'లోగో' గా తీర్చిదిద్దారు. భానుమతి భర్త రామకృష్ణ దర్శకత్వంలో తొలి సినిమా నిర్మిస్తే బాగుంటుందని దుక్కిపాటి, అక్కినేని, రామకృష్ణను సంప్రదించారు. కథా చర్చలు జరిగాయి. పదివేలు అడ్వాన్సు కూడా యిచ్చారు. కొన్ని వ్యక్తిగత కారణాల వలన రామకృష్ణ తప్పుకొని తీసుకున్న పైకం వెనక్కి ఇచ్చేశారు. తరవాత బి.యన్. రెడ్డిని అడిగి చూశారు. ఫలితం లేకపోయింది. పి.పుల్లయ్య తొలుత అంగీకరించినా, శివాజి గణేశన్-సావిత్రి కాంబినేషన్ లో తెలుగులో విజయవంతమైన 'అర్ధాంగి' సినిమాను 'పెణ్ణయిన్ పెరుమై' గా నిర్మించడంలో నిమగ్నుడై వుండడంతో అతనికి వీలుకాలేదు. అదేసమయంలో వాహినీ సంస్థతో తలెత్తిన మనస్పర్థల వలన దర్శకుడు కె.వి.రెడ్డి బయటకు వచ్చేశారు. ఇద్దరూ వెళ్లి కె.వి. రెడ్డిని కలిశారు. అప్పుడు కె.వి.రెడ్డి నిర్మాత,



దర్శకుడుగా వాహినీ బ్యానర్ మీద 'పెద్దమనుషులు' చిత్ర నిర్మాణంలో బిజీగా వుండడంతో ఆ సినిమా నిర్మాణం పూర్తయ్యాకే అన్నపూర్ణావారి సినిమా చేస్తానని అన్నారు. అంతటి గొప్ప దర్శకునితో సినిమాతీస్తే అన్నపూర్ణా బ్యానర్ కు మంచి గుర్తింపు వస్తుందని భావించి కొంతకాలం ఆగేందుకు దుక్కిపాటి సమ్మతించారు. ఆ నిరీక్షణ చివరికి 'పెద్దమనుషులు'(1954) సినిమా విడుదలయ్యేదాకా, రెండు సంవత్సరాల పాటు కొనసాగింది. అయితే ఆ శ్రమ వృధా పోలేదు.తొలిచిత్రం 'దొంగరాముడు '%'పెద్దమనుషులు' చిత్రానికి మాటలు రాసిన నరసరాజును రచయితగా పెట్టుకున్నారు. కథాచర్చలు ప్రారంభమయ్యాయి. ఆరునెలలు చర్చలు సాగాక ఒక కథ తయారయింది. అయితే ఆ కథ తొలిభాగం ఒకలాగా, ద్వితీయభాగం మరోలాగా వుందనిపించి, ఆ విషయాన్ని దుక్కిపాటి కె.వి. రెడ్డికి చెప్పారు. తొలిసారి సినిమా నిర్మిస్తూ మనసులో అలాంటి సందేహాలు ఉండకూడదని వేరేకథ కోసం చూద్దామన్నారు కె.వి. రెడ్డి. (అలా తిరస్కరింపబడిన కథనే తరవాత కె.వి. రెడ్డి జయంతి పిక్చర్స్ పతాకం మీద 'పెళ్లినాటి ప్రమాణాలు' పేరుతో సినిమాగా నిర్మించారు). మరో కథకోసం చర్చలు మొదలయ్యాయి. ఆ సమయంలో మద్రాసు మౌంటురోడ్డులోని 'హిగ్గిన్ బాదమ్స్'లో 'లవింగ్ బ్రదర్స్' అనే ఆంగ్ల నవల మధుసూదనరావు కంటబడింది. అట్ట వెనుక వుండే కథను చదివారు. నవలలో ఇద్దరు అన్నదమ్ములుంటారు. అన్న దొంగతనాలు చేసి తమ్ముణ్ణి చదివిస్తాడు. తమ్ముడు ప్రయోజకుడయ్యేసరికి అన్న పోలీసులకు చిక్కుతాడు. తను దొంగ అనే విషయం తెలిస్తే తమ్ముడి ప్రతిష్ఠకు భంగం కలుగుతుందని అన్న నిజాన్నిదాచి నోరు మెదపకుండా వుంటాడు. ఈ కథా సారాంశ దుక్కిపాటికి నచ్చింది. వెంటనే నరసరాజు చేత ఆ నవల క్షుణ్ణంగా చదివించి కథకు రూపురేఖలు దిద్దారు. 'లవింగ్ బ్రదర్స్' లో తమ్ముడికోసం అన్న దొంగతనాలు చేయడం అనే పాయింటును మాత్రమే తీసుకొని సొంతంగా కథను అల్లారు. నవలలో తమ్ముడి పాత్రను చెల్లెలుగా మార్చి కథను రూపొందించారు (నరసరాజు రచించిన 'రాముడు-భీముడు' సినిమాకి లవింగ్ బ్రదర్స్ కథే స్ఫూర్తి). 1955 అక్టోబరు 2 గాంధి జయంతి నాడు 'దొంగరాముడు' సినిమా విడుదలై అద్భుత విజయాన్ని నమోదు చేసింది. అన్నపూర్ణా సంస్థకు మంచి గుర్తింపు వచ్చింది. ఈ సినిమాని తమిళంలోకి అనువదించి విడుదల చేస్తే, తమిళనాడులో ఆ చిత్రం శతదినోత్సవం చేసుకుంది. తదుపరి చిత్రానికి కూడా కె.వి. రెడ్డినే దర్శకత్వం వహించమని దుక్కిపాటి కోరారు. కానీ విజయావారి 'మాయాబజార్' సినిమాకు పనిచేయాల్సిరావడంతో కె.వి. రెడ్డి తన అశక్తతను తెలియజేశారు.విషయం తెలుసుకున్న నవయుగ ఫిలిమ్స్ అధినేత శ్రీనివాసరావు ఆదుర్తి సుబ్బారావు తొలిసారి దర్శకత్వం వహించిన 'అమరసందేశం' (1954) చిత్రాన్ని చూడవలసినదిగా దుక్కిపాటికి చెప్పారు. ఎస్. భావనారాయణ, డి.బి. నారాయణ సంయుక్తంగా నిర్మించిన ఆ చిత్రాన్ని దుక్కిపాటి చూశారు. హిందీ చిత్రం 'బైజు బావరా' స్ఫూర్తితో నిర్మించిన 'అమరసందేశం' సినిమా గొప్పగా ఆడకపోయినా, సినిమా చిత్రీకరించిన విధానం దుక్కిపాటికి నచ్చింది. అన్నపూర్ణా వారు నిర్మించబోయే రెండవ చిత్రానికి అలా ఆదుర్తి సుబ్బారావు దర్శకుడిగా నియమితులయ్యారు. తెలుగులో చక్రపాణి అనువదించిన శరత్ నవల 'నిష్కృతి' ని ఎంపికచేసి కథను కాస్త మార్చి 'తోడికోడళ్ళు' పేరుతో సినిమాగా నిర్మించారు. 1957 సంక్రాంతి కానుకగా జనవరి 11 న విడుదలైన 'తోడికోడళ్ళు' ఆరు కేంద్రాల్లో వంద రోజులు ఆడి అఖండ విజయం సాధించింది. 'తోడికోడళ్ళు' సినిమాను ఒకేసారి 'ఎంగళ్ వీట్టు మహాలక్ష్మి' పేరుతో తమిళంలో కూడా నిర్మించి ఫిబ్రవరి 1 న విడుదల చేశారు. ఈ తమిళ చిత్రం రజతోత్సవం జరు పుకుంది. ఆ చిత్రానికి తమిళ దర్శక నిర్మాత శ్రీధర్ సంభాషణలు రాశారు. 'తోడి కోడళ్ళు' చిత్రానికి రాష్ట్రపతి ప్రశంసాపత్రం లభించింది.అశాపూర్ణాదేవి బెంగాలీ నవల 'అగ్నిపరీక్ష'ను బెంగాలీలో అగ్రదూత్ దర్శకత్వంలో అదేపేరుతో సినిమాగా నిర్మించారు.దుక్కిపాటికి ఆ సినిమా నచ్చడంతో హక్కులు కొని అదే సినిమాను తెలుగులో 'మాంగల్యబలం' పేరుతో సినిమాగా నిర్మించారు. ఊటీలో 88 సంవత్సరాల వయసులో మార్చి 26, 2006 న దుక్కిపాటి హైదరాబాద్ లో మరణించారు.

దాసరి దుర్గా ప్రసాద్

# ఉసా4వ వర్ధంతి సందర్భంగా క్షవర వృత్తి దారులకు ఉచిత మెడికల్ క్యాంపు

## వైద్యసేవలు అందించిన డాక్టర్ సాయి కృష్ణ



**గుంటూరు : జులై 26( ఆంధ్రపత్రిక ):** ఉద్యమాల ఉపాధ్యాయులు ఉప్పుమావులూరిసాంబశివరావు ఉసా 4వ వర్ధంతి సందర్భంగా నాట్కో ఫార్మా, శ్రీ ప్రతిమ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వారి సౌజన్యం తో గుంటూరు నగరంలో గల నాయి బ్రాహ్మణ క్షవర వృత్తి దారులకు ఉచితంగా మెడికల్ చెకప్ లు చేసి వైద్య సేవలు అందించారు. ఈ వైద్య సేవలకోసం హాజరైన వారినుద్దేశించి డాక్టర్ బి సాయికృష్ణ మాట్లాడుతూ హెపటైస్ బి అండ్ సి వైరస్లు వ్యాపించే విధానాన్ని గురించి వివరించారు. అలాగే జాగ్రత్తలు పాటిస్తే ఈ వైరస్ ప్రమాదం నుంచి కాపాడుకోవచ్చు అని చెప్పారు. ఏ వ్యక్తి అయినా మరొక వ్యక్తి రక్తాన్ని ముట్టుకోవటాన్ని నిషేధింగా పాటించాలని హిత బోధించారు. ఆర్తో స్కోపీ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ గార్లపాటి శివ శ్రీకర్ మెడికల్ క్యాంపు ఉదేశించి మాట్లాడుతూ ఈరోజు మొత్తం ఎముకల సాంద్రత, నరాల సామర్థ్యం లకు సంబందించిన మెడికల్ చెకప్ లను ఉచితంగా పొందటమే కాక వైద్య సేవలు సైతం ఉచితంగా అందించటం మాకు ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ ఎం ప్రతిమ డాక్టర్ ఎం నాగేంద్రబాబులు పాల్గొని సేవలందించిన వారిలో ఉన్నారు.

వైద్య శిబిరం అనంతరం ఉద్యమాల ఉపాధ్యాయులు ఉసా వర్ధంతి సభ ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు అధ్యక్షతన నిర్వహించారు స్థానిక రామిరెడ్డి తోట నందు గల శ్రీ ప్రతిమ మీటింగ్ హాల్లో ఉసా చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ హాజరై ఉ సా ఒక గొప్ప సిద్ధాంతకర్త ఉద్యమ నేత అని, ఆయన ఆశయాలను తూచా తప్పకుండా ప్రతి ఒక్కరూ పాటించాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతో ఉందని పేర్కొన్నారు. బహుజన పొలిటికల్ సెంటర్ కోఆర్డినేటర్ సాదు మాల్యాద్రి మాట్లాడుతూ ఉసా బహుముఖ ప్రజ్ఞశాలి యని కవిగా రచయితగా ఉపన్యాసకులుగా సంపాదక కర్తగా ఉద్యమ నేతగా బోధకుడిగా సిద్ధాంతకర్తగా బహుముఖ సామర్థ్యం గల గొప్ప సామాజికవేర్త అని కొనియాడారు. ఈ సభలో నాయి బ్రాహ్మణ జేఏసీ సీనియర్ నాయకులు ముక్కెర రాజు పలకలూరు శివరావు, దళిత బహుజన ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ శేఖ సురేష్ భీమ్ భారత్ అధ్యక్షులు పాగళ్ల ప్రకాష్ ఏరువాక రైతు కూలీ సంఘం అధ్యక్షులు పాటిబండ్ల కోటేశ్వరరావు ప్రజాపోరు జిల్లా నాయకులు వేల్పురి నరసింహారావు దళిత ఉద్యమ వేదిక అధ్యక్షులు గంటా ప్రభుదాసు రజక జనసేవ సంఘంప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావువేంపాటి విజయలక్ష్మి నాయి బ్రాహ్మణ సౌందర్య శాలల సంక్షేమ సంఘం కన్వీనర్ కె బాజీ కో కన్వీనర్ నాగులవంచ రవీంద్ర నాయి బ్రాహ్మణ జేఏసీ గుంటూరు నగర కన్వీనర్ గుంటుపల్లి అనిల్ అద్దంకి రవి వై లక్ష్మీనారాయణ పాల్గొని ప్రసంగించిన వారిలో ఉన్నారు.

# ఘనంగా మడ మొక్కల పరిరక్షణ దినోత్సవం




**వేటపాలెం, జూలై 26 (ఆంధ్రపత్రిక):** ప్రపంచ మడ అడవుల పరిరక్షణ దినోత్సవ సందర్భంగా మండలంలోని పొట్టి సుబ్బయ్య పాలెం బీచ్ నందు ట్రీ ఫౌండేషన్ - ఐటిసి బంగారు భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ సహకారంతో మడ మొక్కల నర్సరీ వద్ద, మడ మొక్కల పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వేటపాలెం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వై. జాన్సన్ పాల్గొని మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్యం పరిరక్షణలో మడ మొక్కలే ప్రధాన భూమిక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శవనం చంద్రా రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ, సముద్ర తీర ప్రాంత గ్రామాలకు, మడ మొక్కలు, సముద్ర తాబేళ్లు మిత్రులు అని పేర్కొన్నారు. సునామీల నుండి రక్షణ పొందాలంటే, మడ మొ క్కల ను పెంచుకోవాలన్నారు అలాగే మత్య సంపద కూడా, మడ అడవులు వున్న చోట అధికంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో చీరాల ఐ టి సి-ఐఎల్ టి డి డివిజన్ హెచ్ ఆర్ మేనేజర్ సి.జె.విజయ లక్ష్మి, సేఫ్టీ అధికారి ఎం ఎస్ ఎ న్ రెడ్డి ల ఆధ్వర్యంలో, తీరం నందు కాకి పొన్న, పొన్న, పెద్ద గదర,దుడ్డు పొన్న, నల్ల మడ జాతుల మడ మొక్కలను హాజ రైన వారితో నాటించారు. కార్య క్రమంలో సీనియర్ ప్రోగ్రాం మేనే జర్ కోట గౌరి నాయుడు, ప్రో గ్రాం మేనేజర్ ఎ.నిరంజన్, సీని యర్ ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ డి. సాయి గౌతమ్, పుల్లరి పాలెం బీట్ అధికారి బి.శిరీష ,పొట్టి సుబ్బయ్య పాలెం గ్రామం పెద్ద కాపు కోడూరి జాలయ్య, గ్రామ ప్రజలు సముద్ర తాబేళ్లు సంరక్షకులు జయరాం, వెంక టేశ్వర్లు, ఏటిమోగ, రామచంద్ర పురం, కుంకుడు చెట్ల పాలెం, రామాపురం, సూర్య లంక గ్రా మాల సముద్ర తాబేళ్లు సంరక్ష కులు ట్రీ ఫౌండేషన్ అకౌంటెంట్ ఇ.దేవ శాంత కుమార్, సంయు క్త జిల్లాల సమన్వయకర్త శవ నం చంద్రారెడ్డి పాల్గొన్నారు.

# బోధనోపకరణాలు ఉపయోగించాలి ఎంఈఓ



**అద్దంకి జులై 26 (ఆంధ్రపత్రిక):** జిల్లా లోని అన్ని పాఠశాలల్లో 'శిక్షా సప్తాహ్' కార్యక్రమము లో భాగంగా 5వ రోజు యం పి యూ పి (నాగులపాడు) పాఠశాల ను మండల విద్యాశాఖ అధికారి బి సుధాకర్ సందర్శించారు పాఠశాల లో జరుగుతున్న డిజిటల్ వనరులు వినియోగం స్మార్ట్ టీవీ ని డిజిటల్ బోధనను పరిశీలించి ప్రతి ఉపాధ్యాయుడు బోధనోపకరణాలను ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్య బోధన చేయాలని అన్నారు. పాఠశాలలోజరుగుచున్న మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు స్లో లెఆర్నెర్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు సిఆర్పిలు రామకృష్ణ గురవయ్య ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తిమ్మాయపాలెం పాఠశాలలో డిజిటల్ బోధన



**అద్దంకి జులై 26 (ఆంధ్రపత్రిక):** జాతీయ విద్యావిధానం 4వ వార్షికోత్సవం సందర్భంగా5వ రోజు శిక్షా సప్తాహ్' కార్యక్రమము లో భాగము గా మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తిమ్మాయపాలెం నందు ప్రధానోపాధ్యాయులు టి.పురుషోత్తమ్మ పాఠశాల లో జరుగుతున్న డిజిటల్ వనరులు వినియోగం స్మార్ట్ టీవీ ని ఉపయోగించి భోదిస్తున్న డిజిటల్ క్లాస్ రూమ్ బోధనను పరిశీలించారు అనంతరం విద్యార్థులకు డిజిటల్ విధానము ద్వారా బోధనను ఉపయోగించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు స్మార్ట్ టీవీ ఉపయోగాలను విద్యార్థులకు తెలపాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జునరావు కృష్ణారావు విద్యార్థులు పాల్గొన్నారు.

# యధేచ్ఛగా మట్టి త్రవ్వకాలు



**బాపట్ల ,జులై 26 (ఆంధ్రపత్రిక):** బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం కొనికి చందులూరు రహదారి పక్కన ఉన్న పొలాల్లో యధేచ్ఛగా నల్ల మట్టి త్రవ్వకాలు చేస్తున్నారు. ప్రొక్లైన్ ద్వారా పొలంలోని మట్టిని తవ్వి ట్రాక్టర్ల ద్వారా సుమారు ఐదు కిలోమీటర్ల దూరం ప్రాంతంలో మెరక చేస్తున్నారు. పదుల సంఖ్యలో ట్రాక్టర్లను ఉపయోగించి మట్టిని తవ్వుతున్నారు. దీనికి అనుమతులు ఉన్నాయని సంబంధికులు తెలిపారు. ఈ విషయంపై జిల్లా మైనింగ్ శాఖ అధికారి రాజేష్ ను వివరణ కోరగా, పొలంలో మట్టి త్రవ్వకాలకు ఎటువంటి అనుమతులు లేవన్నారు.ప్రోక్ లైన్ ద్వారా వాటిని త్రవుతున్న విషయం తన దృష్టికి ఇప్పుడే వచ్చిందన్నారు. దీనిపై విచారణ చేపడతావని చెప్పారు. అయితే సదురు ఎటువంటి త్రవ్వకాలు చేయాలన్న అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, విధివిధానాలను పాటించాలని చట్టాలు చెబుతున్నాయి. దీనిపై లోతుగా విచారణ చేయాల్సిన అవసరం ఉందని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# పాత కొండూరులో ఫ్రైడే డ్రైడే

## స్వయంగా ఏఎన్ఎంలు నిల్వ నీరును తొలగిస్తున్న దృశ్యం



**ఎ.కొండూరు జూలై 26(ఆంధ్రపత్రిక):** సీసనల్ వ్యాధులు ప్రబలకుండా ఎ కొండూరు మండలం పాత కొండూరు గ్రామ ంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే సందర్భంగా జిల్లా వైద్య శాఖాధికారి డాక్టర్ ఎం.సుహాసిని ఆదేశాలతో 6 గురు ఏఎన్ఎంలు ముగ్గురు ఆషా కార్యకర్తలు తో 3 బృందాలు గా ఏర్పాటు చేసి ఇంటింటి సర్వే చేయించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వి.స్వాతి తెలియజేసారు దోమలు వృద్ధి చెందే ఆవాసాలను గుర్తించి ప్రజల కు నీరు నిల్వకుండా చూసుకోవాలని ఫ్రిజ్ లు కూలర్లు, వాడకుండా ఉంచిన నీటి తొట్టెల లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని దోమ లార్వాలను సేకరించి వాటిని ప్రజల కు చూపించడం ద్వారా వారికి అవగాహన కల్పించి అప్పటికప్పుడు ఆ ఇంటి సభ్యులు తో శుభ్రం చేయించడం జరిగిందని వైద్యాధికారులు తెలుయజేశారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు ఎం బాల మురళీ కృష్ణ ఏఎన్ఎం లు మాధవి ,ఆనందబాయి, ప్రమీల, పి కె కుమారి,అరుణ, శిరీష మరియు ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు శుక్రవారం సాయంత్రం పాత కొండూరు గ్రామంలో దోమల నిర్మూలనకు ఫాగింగ్ కూడా చేయించనున్నట్లు సూపర్ వైసర్ ఎం.బాల మురళీ కృష్ణ తెలియజేశారు.

# స్పేస్ క్విజ్ పోటీలలో నల్లపాడు బాసరా కాసెప్ట్ స్కూల్ విధ్యార్థుల ప్రతిభ




**గుంటూరు , జులై 26( ఆంధ్రపత్రిక ):**గురువారం సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీ హరికోట వారి ఆధ్వర్యం లో ఆర్.వి.ఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజీ, చౌడవరం నందు నిర్వహించిన స్పేస్ ఎగ్జిభిషన్ నందు జరిగిన స్పేస్ క్విజ్ నందు 'బాసరా కాసెప్ట్ స్కూల్, నల్లపాడు విధ్యార్థులు తమ ప్రతిభ కనపరిచారు వారిలో యస్.కె.సాధిక మొదటి స్థానం మరియు యస్.కె.సమీర్ రెండవ స్థానం సాధించారు. తదుపరి ఇస్రో శాస్త్రవేత్త మరియు డైరెక్టర్ ఎ.రాజరాజన్ చెతుల మీదుగా బహుమతులు అందుకున్నరు. వారు సాధించిన విజయానికి బాసరా విద్యా సంస్థల చైర్మన్ సాదినేని మురళీ మోహన్ రావు మరియు డైరెక్ట్ సాదినేని రాధా అభినందనలు తెలియజేసారు. అంతరిక్ష పరిశోధనలలో భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా మానవాళికి మెరుగైన జీవన ప్రమాణాన్ని అందించే దిశగా విద్యార్థులు సాంకేతిక పరిశోధనల వైపు దృష్టి సారించాలని అన్నారు. ఆ నేపథ్యంలోనే తన స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు అంతరిక్ష పరిశోధన పై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నట్లు మురళీ మోహన్ తెలియజేశారు.

# కంచర్ల నాగరాజుకు ఔషధ శాస్త్ర రంగంలోని ఫార్మకాలేజీలో డాక్టరేట్ ప్రధానం



**గుంటూరు , జూలై 26( ఆంధ్రపత్రిక ):** కంచర్ల నాగరాజుకు ఔషధ శాస్త్ర రంగంలోని ఫార్మకాలజీ లో డాక్టరేట్ ప్రదానం చేయబడినది చెన్నైలోని శ్రీ రామ చంద్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎద్యు కేషన్ అండ్ రీసెర్చ్ నుండి నాగరాజు ఎద్యుకేషన్ ఆఫ్ న్యూరో సైక్రటిక్ ప్రాపర్టీస్ ఆఫ్ మేథ నోలిక్ ఎక్స్టాట్ ఆఫ్ క్రైటీరియా అరకుడేటా ఇన్ బిహేవిరియల్ మోడల్స్ ఆఫ్ మైస్ అనే సబ్జెక్టు మీద రీసెర్చ్ చేసినందుకు గాను డాక్టరేట్ ప్రధానం చేయ బడినది. గైడ్ గా శ్రీ రామచంద్ర యూని వర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మకాలజీ ఆచార్యులు డాక్టర్ అనూష గైడ్ గా వ్యవహరించారు. రాజమండ్రిలోని జిఎస్ఎల్ మెడికల్ కాలేజీలో ఫార్మకాలజీ డిపార్ట్మెంట్ లో నాగరాజు అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తూ ఈ డాక్టరేట్ సాధించాడు. ఈ సందర్భంగా డాక్టరేట్ ప్రధానం కాపాడిన నాగరాజును పలువురు ప్రొఫెసర్లు అధ్యాపకులు తోటి స్కాలర్ లు బంధు మిత్రులు కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

### ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాల దరఖాస్తుల ఆహ్వానం

**బాపట్ల ,జూలై 26( ఆంధ్రపత్రిక ):** రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల దరఖాస్తుల కోసం అర్హులైన వారు ప్రతిపాదనలు పంపాలని ఇన్చార్జి జిల్లా విద్యా శాఖ అధికారి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.జిల్లాలోని మండల,ఉప విద్యా శాఖా అధికారుల ద్వారా ప్రతిపాదనలు పంపాలన్నారు.వీటిని ఆగస్టు 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

## మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలతో విద్య బోధన చేయాలి



**గుంటూరు, జులై 26( ఆంధ్రపత్రిక ):** కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన జాతీయ విద్యా విధానం యన్.ఈ.పి-2020 అమలులోనికి వచ్చి నాలుగేళ్ళు పూర్తి అయిన సందర్భముగా కేంద్ర ప్రభుత్వం ఆదేశముల మేరకు మన రాష్ట్రా సమగ్ర శిక్ష మార్గదర్శకాల మేరకు పాఠశాలలో జరుగుచున్న "శిక్ష సప్తాప్' కార్యాక్రమంలో భాగంగా గుంటూరు నగరంలోని జలగం రామారావు మెమోరియల్ మున్సిపల్ కార్పోరేషన్ ఉన్నత పాఠశాలను గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి, పి శైలజ సందర్శించి ఈ సందర్భముగా నేడు జరుగనున్న సాంకేతిక నైపుణ్య వినోత్సవం పురస్కారించుకొని మారుతున్న కాలానికి అనుగుణంగా విద్య బోధన చేయాలని, సాంకేతికత నైపుణ్యాలు కల్గివుండాలని, విద్యార్థులతో కలసి డిజిటల్ తరగతులను పరిశీలించారు. పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ పాఠశాలలో వున్న ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని, విద్యార్థులందరు యూనిఫాంతో పాఠశాలకు హాజరు కావాలని, పాఠశాలలోని విద్యార్థులందరు సి.యం.పోషణ్ మధ్యాహ్న భోజనం ఫదకం తినే విధముగా కృషి చేయాలని 10వ తరగతి విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు, సుధారాణికి పలు సూచనలు చేశారు. అనంతరం పి.యం. పోషణ్ పథకం తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసారు.

# అంగనవాడి వర్కర్స్ సమస్యల పరిష్కరించాలి



**అద్దంకి జులై 26(ఆంధ్రపత్రిక):** అంగన్ వాడిలు గత ప్రభుత్వం హయంలో 42 రోజులు సమ్మె కాలం లో రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు ఈరోజు మండలంలోని మోదపల్లి కలవ కూరు సెక్టార్ల సమావేశం కొప్పెరపాడు లోని ప్రాజెక్ట్ ఆఫీసులో నిర్వహించారు. ఈ సమావేశంలో మట్లాడుతూ అంగనవాడిల పై రాజకీయ నాయకులు వేధింపులు అరికట్టాలి వీరికి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో అంగనవాడి వర్కర్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి జి శారద. కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

## డాక్టర్ బొడ్డపాటి దాసు

### పౌరులందరికీ సమాన హక్కులు పోరాడి సాధించుకోవాలి: అడపా అశోక్





**చిలకలూరిపేట, జులై 26 (ఆంధ్రపత్రిక):** హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బొడ్డపాటి దాస్ తెలిపారు. చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని నాదెండ్ల మండల కేంద్రంలో ఉన్న మహిళా శిశు సంక్షేమ కార్యాలయంలో గురువారం అంగన్వాడి టీచర్లకు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ బొడ్డపాటి దాస్ మాట్లాడుతూ హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా మానవ హక్కులు, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం, ఆన్లైన్లో మోసాలు, బాల కార్మిక వ్యవస్థ రద్దు, బాల్యవివాహాల వ్యవస్థ రద్దు, పోక్సో చట్టము, ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అథారిటీ చట్టము, సమాచార హక్కు చట్టం నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టలపై అవగాహన కల్పించారు. అనంతరం నాదెండ్ల మండల ఎంపీడీవో జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ మానవ హక్కులు అనేది మన జాతీయత, నివాస స్థలం, లింగం, జాతీయ లేదా జాతి మూలం, రంగు, మతం, భాష లేదా మరేదైనా హోదా ఏదైనా మానవులందరికీ స్వాభావికమైన హక్కులు. వివక్ష లేకుండా మనమందరం మానవ హక్కులకు సమానంగా అర్హులం.

ఒక మనిషి మంచి జీవితాన్ని గడపడానికి హక్కులు ప్రాథమిక అవసరాలు, ఇవి రాష్ట్ర చట్టపరమైన కోడ్ ప్రకారం గుర్తించబడ్డాయి అని అన్నారు.

**సమాన హక్కులు పోరాడి సాధించుకోవాలి...అడపా అశోక్.**

హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షులు అడపా అశోక్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం పౌరులందరూ సమానమే అని, రాజ్యాంగం ద్వారానే న్యాయవ్యవస్థ, శాసన వ్యవస్థ అన్ని ఏర్పడతాయని, దీని ద్వారానే రిజర్వేషన్లు ఇతర సౌకర్యాలు కల్పించారని అన్నారు.ఎవ్వరినీ బానిసగా చేసుకోవడానికి వీల్లేదు. బానిసత్వాన్ని, బానిస వ్యాపారాన్ని అన్ని రూపాల్లో నిషేధించాలనే, రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మనకు కల్పించిన హక్కులను కల్పించవలసిన సంబంధిత ప్రభుత్వాలు అధికారులు అమలు పరచటం లో ఉద్దేశం పూర్వకంగా తాత్సారం చేసినట్లయితే వాటిని పోరాడి సాధించుకోవాల్సిన అవసరం ఉందని .పౌరులందరికీ సమాన హక్కులు కల్పించటం లో అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కృషిని ప్రతి ఒక్కరూ గుర్తు ఉంచుకోవాలని చెప్పారు

**ఒకరి పై ఇంకొకరు వివక్షత చూపితే నేరం...వీరాంజనేయులు.**

ఉమ్మడి గుంటూరు జిల్లా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కన్వీనర్ గుంజి వీరాంజనేయులు మాట్లాడుతూ సమాజంలో అందరికీ సమాన హక్కులు ఉన్నాయని ఒకరు ఇంకొకరిపై వివక్ష చూపితే చట్టారీత్యా నేరం అవుతుందన్నారు. క్రిమినల్ నేరాభియోగాలపై గాని, తన హక్కులను, బాధ్యతలను నిర్ణయించే విషయంలోగాని స్వతంత్ర, నిష్పాక్షిక ట్రైబ్యునల్ ఆధ్వర్యంలో నిష్పాక్షిక, బహిరంగ విచారణ పొందే హక్కు ప్రతి ఒక్కరికీ సమానంగా ఉందని.సమాజంలో అందరికీ సమాన హక్కులు అవకాశాల కల్పించటం కోసం మావంతు కృషి సహకారం అందిస్తామని వారు తెలిపారు .

**బాధితులకు అండగా హ్యూమన్ రైట్స్ పనిచేస్తుంది ..షేక్ దరియ వలి.**

**పల్నాడు జిల్లా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సెక్రటరీ షేక్ దరియావలి**

మాట్లాడుతూ మానవ హక్కుల పట్ల నిర్లక్ష్యం, తిరస్కారాలు క్రూరమైన దుష్కృత్యాలకు కారణమయ్యాయి. ఇవి మానవాళి అంతరాత్మకు గాయం చేశాయి. భావప్రకటనా స్వేచ్ఛ, విశ్వాసాల విషయంలో స్వేచ్ఛ, భయం నుంచి, లేమి నుంచి విముక్తిని పొందే స్వేచ్ఛ ఉన్న ప్రపంచాన్ని ఆవిష్కరిం చుకోవడం ప్రజలందరి అత్యున్నత ఆకాంక్ష. నిరంకుశత్వానికి, అణచివేతకు వ్యతిరేకంగా మనుషులు చిట్టచివరి మార్గంగా తిరుగుబాటును ఆశ్రయించకుండా ఉండాలంటే మానవ హక్కులను చట్టబద్ధ పాలన (రూల్ ఆఫ్ లా)తో రక్షించాలి.అవగాహన సదస్సుల ద్వారా అవి సాధ్యపడతాయని. సమాజంలో జీవిస్తున్న భిన్నమైన ప్రజలు మధ్య స్నేహ సంబంధాలు అభివృద్ధి చెందేలా ప్రోత్సహించటం అవసరం ఉందనిగతంతో పోలిస్తే ప్రజల్లో చైతన్యం పెరిగిందని హక్కులపై కూడా అవగాహన పెరగడం శుభపరిణామమన్నారు. పల్నాడు జిల్లా కన్వీనర్ పూనూరి కృష్ణకుమారి మాట్లాడుతూ మహిళల హక్కులపై అవగాహన కల్పించారు.అనంతరం సిడిపిఓ శాంతకుమారి మాట్లాడుతూ హక్కులు తెలుసుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతని, వాటిని ఇతరులకు తెలియజేయడం మన కర్తవ్యం. మనం హక్కుల్ని పొందాలంటే హ్యూమన్ రైట్స్ వల్లే మన హక్కులు మనం ఎలా పొందాలో తెలుస్తుందని తెలిపారు.హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు అడపా అశోక్ కుమార్ ని సభ్యులందరూ కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ స్టేట్ కోఆర్డినేటర్ రెజినా. సిడిపిఓ శాంతకుమారి అడిషనల్ సిడిపిఓ నిర్మలారాణి.మూడు మండలాలు చెందిన సూపర్వైజర్లు సిడిపిఓ కార్యాలయ సిబ్బంది. చిలకలూరిపేట హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు కొచ్చర్ల చందు, హ్యూమన్ రైట్స్ పట్టణ సెక్రెటరీ పెనుమాల మనోహర్.చిలకలూరిపేట నియోజకవర్గ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు సుందర్ బాబు ఉమ్మడి గుంటూరు జిల్లా హ్యూమన్ రైట్స్ సభ్యులు దేవరకొండ శ్యామ్ పల్నాడు జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమా రాణి, చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ శ్రీ తాళ్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పూనూరి కృష్ణ కుమారి వ్యవహరించారు.

# పోగొట్టుకున్న ఐదు సెల్ ఫోనులను బాధితులకు అందజేసిన అర్బన్ ఎస్. హెచ్.ఓ, పి రమేష్



**చిలకలూరిపేట, జులై 26 (ఆంధ్రపత్రిక):** పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురు బాధితులు ఐదు సెల్ ఫోన్లు పోగొట్టు కోవడం జరిగింది. పోగొట్టుకున్న సెల్ ఫోన్ల పై అర్బన్ ఎస్ హెచ్ పి రమేష్ నిఘా ఉంచి ఐదు సెల్ఫోన్ల ను రికవరీ చేయడం జరిగింది.జులై ఇరవైఆరు తారీకు సాయంత్రం ఐదుగురు బాధితులకు రికవరీ చేసిన సెల్ ఫోన్ లను అర్బన్ ఎస్. హెచ్.ఓ, పి.రమేష్ అర్బన్ స్టేషన్లో అందజేయడం జరిగింది. బాధితులు అర్బన్ ఎస్. హెచ్. ఓ, పి.రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సిబ్బంది సంక్షేమమే పరమావధి



- జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్



**రాజమహేంద్రవరం, జులై 26 (ఆంధ్రపత్రిక):** ప్రజల మాన, ప్రాణా, రక్షణయే పోలీస్ ధ్యేయమని, అందుకుగాను మనమంతా కలిసి కట్టుగా పనిచేయవలసిన అవసరం ఉన్నదని అన్నారు. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా సరే వాటిని ఎదుర్కొనుటకు ప్రతి ఒక్కరూ సంసిద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు శుక్రవారం ఉదయం జిల్లా ఆర్మ్డ్ పోలీస్, సివిల్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్ మరియు హెూంగార్డ్స్ కవాతు నిర్వహించినారు. జిల్లా పోలీస్ సిబ్బంది నిర్వహించిన పెరేడ్‌ను సందర్శించిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ సందర్శించారు. అనంతరం వారి వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది అందరికీ ప్రతి శుక్రవారం పెరేడ్ నిర్వహించి, అందరికీ అన్ని విభాగాలకు సంబంధించి అన్ని విషయాలలో అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది ఎప్పుడు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతారని, శారీరకంగాను దృఢత్వం కలిగి ఉండడానికి వ్యాయామము యోగ ప్రతి రోజు నిర్వహించడం వలన పోలీస్ సిబ్బంది ఆరోగ్యపరంగా దృఢంగా ఉండగలుగుతారని, సిబ్బంది ఆరోగ్య విషయాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్యపరమైనటువంటి సమస్యలు తలెత్తినప్పుడు ఆలస్యం చేయకుండా, సంబంధిత అధికారుల సహాయంతో వైద్యం పొందవలెనని అన్నారు. పరేడ్ ను పరిశీలన చేసిన అనంతరం జిల్లా ఎస్పీ సిబ్బంది యొక్క సమస్యలను గురించి ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు.డిపార్ట్మెంట్ నందు విధులు నిర్వహించడం వల్ల అధిక ఒత్తిడికి గురై మానసికంగా కృంగిపోకుండా ఒత్తిడిని తగ్గించుకోవడం కోసం ఖాళీ సమయంలో యోగ ప్రాక్టీస్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటుగా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎస్. ఆర్. రాజశేఖర్ రాజు, అడిషనల్ ఎస్పీ (ఏ.ఆర్) ఎల్. చెంచి రెడ్డి, డి.ఎస్.పి( ఏ ఆర్) రవి కుమార్, జోనల్ డిఎస్పి లు, ఆర్ ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐ.ఎఫ్.పి.బోధనతో అనేక ప్రయోజనాలు

- డి.ఎ.ఎం.ఒ.మురళీమోహన్ పట్నాయక్



**కె.కోటపాడు, జులై 26 (ఆంధ్రపత్రిక):** ఐ.ఎఫ్.పి.ప్యానెల్స్ ద్వారా బోధనతో విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్య అభివృద్ధి పెంపొందించవచ్చని డి.ఎ.ఎం.ఒ.(జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి) మురళీమోహన్ పట్నాయక్ అన్నారు. నూతన విద్యా విధానం (ఎన్.ఇ.పి.)- 2020లో భాగంగా వారం రోజులుగా అమలవుతున్న శిక్ష సప్తహ్ కార్యక్రమం ఐదవ రోజు మండలంలో ఎ.కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం అయన సందర్శించారు.స్కూల్లో డిజిటల్ వనరుల వినియోగంపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల ట్యాబ్‌ల వినియోగాన్ని, తెలుసుకున్నారు. విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ పరిశీలించారు. పాఠశాలలో గల అటల్ టింకరింగ్ ల్యాబ్ పరిశీలించి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎ.ఎం ఒ.మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిస్పందన బాగుందని పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి-1 కూనిరెడ్డి సత్యనారాయణ, మండల విద్యా శాఖ అధికారి-2 డి.వి.డి.ప్రసాద్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు డి.ఎన్.వి.ఆర్.వై.నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హైస్కూల్లో మిషన్ శక్తి 100 రోజులపై అవగాహన సదస్సు



**నరసాపురం/మొగల్తూరు, జూలై 26 (ఆంధ్రపత్రిక):** ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం మిషన్ శక్తి 100 రోజుల కార్యక్రమం మొగల్తూరు శ్రీపెనుమత్స రంగరాజు జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ.బి.ఊర్మిళ అధ్యక్షతన స్కూల్‌లో బాలబాలికలకు ఫోకస్ యాక్ట్ పై, మరియు బాలల యొక్క హక్కులు బాధ్యతల ,చైల్డ్ మ్యారేజ్ యాక్ట్, ముఖ్యంగా కెరియర్ గైడెన్స్ అంశాలు మరియు ప్రభుత్వం ఇచ్చిన టాబ్స్ వాటి యొక్క వినియోగం పై, వ్యక్తి గత పరిశుభ్రత, ఆరోగ్యం మరియు పౌష్టికాహారం అవగాహన, రక్తహీనత మరియు స్థిరమైన ఆలోచనలు స్థిరమైన ఆచరణల , ప్రభుత్వ సంబంధిత పథకాలు అనేక అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ (ఓ ఎస్ సి.) పారా లీగల్ వాలంటీర్ వరలక్ష్మి ,ఐసీడీఎ స్ సూపర్ వైసర్ పి. విజయ కుమారి, హెల్త్ సూపర్వైజర్ కుక్కల సాంబశివరావు, మహిళా పోలీస్‌లు ఎఎన్ఎమ్‌లు అంగన్వాడీ కార్యకర్తలు స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

## శాకాంబరి అవతారంలో కనకదుర్గమ్మ



**నరసాపురం/మొగల్తూరు జూలై 26 (ఆంధ్రపత్రిక)** పశ్చిమగోదావరి జిల్లా మొగల్చూరు గ్రామం భవాని కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ కనక దుర్గం ఆలయం నందు ఆషాడమాసం పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆలయ అర్చకులు సుదర్శనం రామకుమార్ ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆషాడ మాసం శ్రీ కనకదుర్గ అమ్మవారు శాఖాంబరి అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. మొగల్తూరు గ్రామం నలుపక్కల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి క్యూలో నిలబడి మొక్కుబడులు తీర్చుకున్నారు.

## కేంద్ర మంత్రి దృష్టికి వెలమ సామాజికవర్గం సమస్యలు

- సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి కింజరాపు. - ఏపీ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లగుడు.



**వేపాడ, జూలై 26 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర వెలమ సామజిక వర్గం ఎదుర్కుంటున్న సమస్యలను కేంద్ర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారని ఏపీ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లగుడు గోవిందరావు అన్నారు.ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.దశాబ్దాల తరబడి వెలమ సామాజిక వర్గాన్ని బీసీ డి నుంచి బీసీఏ జాబితా మార్చాలని,అన్ని జిల్లాల్లో వెలమ సామాజిక భవనాలు నిర్మించాలని,వెలమ సామాజిక వర్గానికి చెందిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని,వెలమ రైతులకు 100శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేసి ఆర్థిక భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు ఢిల్లీలో పౌర విమానయాన శాఖా మాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడును కలిసి పుష్ప గుచ్చములు అందించి అభినందనలు తెలియ జేస్తూ వెలమ సామాజిక వర్గం ఎదుర్కుంటున్న సమస్యలను ఆయనకు వివరించగా సానుకూలంగా స్పందించారని ఏపీ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లగుడు గోవిందరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం ఢిల్లీ ప్రతినిధి సంబంగి రమేష్,శశికుమార్,రవి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరి అవతారంలో శ్రీ కొండాలమ్మవారు



**నరసాపురం/మొగల్తూరు. జూలై 26 (ఆంధ్రపత్రిక):** నరసాపురం పట్టణం కోటవద్ద పాలెం వద్ద వేంచేసియున్న శ్రీ కొండాలమ్మ అమ్మవారు శాకంబరీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆషాడ మాసం శుక్రవారం కావడంతో ఆలయ అర్చకులు వివిధ కూరగా యలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించు కున్నారు.

## ఆవ భూముల ముంపు మరోసారి విశ్వరూపం

ఇక్కడ ఇళ్ల స్థలాలా? ఎపిఆర్ చౌదరి ధ్వజం



**కోరుకొండ, జూలై 26 (ఆంధ్రపత్రిక):** కోరుకొండ మండలం బూరుగుపూడి సమీపంలో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించిన ఆవ భూముల యందు ముంపు సమస్య ఈఏడాది మరోసారి విశ్వరూపం చూపించిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ఏ పీ ఆర్ చౌదరి తెలియజేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గత ఎన్నో ఏళ్ళ కాలంగా గోదావరి ప్రవాహం ఎక్కువగా ఉన్న సమయంలో, బూరుగుపూడి సమీపంలో ఈప్రాంత భూములన్నీ వరద ముంపుతో ఎక్కువ రోజులు పాటు నిండిపోతుంటాయని తెలియజేశారు. ఇటువంటి భూములను పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించడం సరైన చర్య కాదన్నారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో గత ప్రభుత్వ పాలనకు ఇది మచ్చుతునక అన్నారు. వైయస్సార్ ప్రభుత్వం ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం వల్లనే ఆప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించారని తెలియజేశారు. ఈభూముల సేకరణలో అప్పటి వైఎస్సార్ ప్రభుత్వం సమయంలో అక్రమాలు జరిగాయని, ఈభూములు ఇళ్ల స్థలాలకు అనుకూలం కాదని పార్టీలపరంగా పోరాటాలు చేశామని, న్యాయస్థానాన్ని ఆశ్రయించిన పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈవిషయమై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులైన అప్పటి అధికారులపైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసమస్యపై స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి చర్చించి చర్యలు తీసుకునేలా కృషి చేయడం జరుగుతుందన్నారు.

## బంగారు వరలక్ష్మి కానుక రిజిస్ట్రేషన్‌కి పోటెత్తిన భక్తులు

విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహణ



**కోరుకొండ, జూలై 26 (ఆంధ్రపత్రిక):** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వరలక్ష్మి బంగారు కానుక రిజిస్ట్రేషన్ కార్యక్రమానికి మండల కేంద్రమైన కోరుకొండలో భక్తులు పోటెత్తారు. శుక్రవారం కోరుకొండ హరే రామ సమాజం నందు గోకవరం విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు కార్యాలయ సిబ్బంది వరలక్ష్మి బంగారు కానుక రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కోరుకొండ గ్రామానికి చెందిన పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై రిజిస్ట్రేషన్ కార్యక్రమం నందు పేరు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మూడు రోజులపాటు ఇక్కడే రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కంబాల శ్రీనివాసరావు కార్యాలయ సిబ్బంది తెలియజేశారు.వరలక్ష్మి వ్రతం సందర్భంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న మహిళల పేర్ల నుండి డ్రా తీసి కొంతమంది లక్కీ డ్రా లో ఎంపికైన మహిళలకు ఒక్కొక్కరికి 7,500 రూపాయల విలువైన, ఒక గ్రాము బంగారం వరలక్ష్మి రూపు ఉచితంగా అందచేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రి లక్ష్మి సరోజా వీర గణేష్, జనసేన పార్టీ మండల మాజీ అధ్యక్షులు బదిరెడ్డి దొర, టిడిపి నాయకులు శీలం ఏడుకొండలు తదితరులు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేనకు సంఘీభావంగా సేవలందించారు. ఈసందర్భంగా సర్పంచ్ కర్రి లక్ష్మి సరోజ మాట్లాడుతూ, హిందూ ధర్మాన్ని రక్షించడం కోసం కంబాల శ్రీనివాసరావు చేస్తున్న సేవలను ఆమె అభినందించారు. జనసేన నాయకులు బదిరెడ్డి దొర మాట్లాడుతూ, మహిళలకు వరలక్ష్మి వ్రతం సందర్భంగా డ్రాలో ఎంపికైన వారికి వరలక్ష్మి రూపు ఉచితంగా అందజేసే కార్యక్రమాన్ని చేపట్టి నిర్వహిస్తున్న కంబాల శ్రీనివాసరావుకు అభినందనలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ జగదీశ్వరరావు

పాఠశాల రికార్డులు పరిశీలన సంతృప్తి వ్యక్తం



**వేపాడ, జులై 26 (ఆంధ్రపత్రిక):** మండలంలోని పాటూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి జి.జగదీశ్వరరావు శుక్రవారం సందర్శించారు.ముందుగా ఆయన పాఠశాల పరిసరాలను పరిశీలించి,వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ,అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.పాఠశాలలో తరగతి గది నిర్వహణ, గోడ పత్రికలు,పాఠశాల టైం టేబుల్, స్మార్ట్ టీవీ నిర్వహణ టైం టేబుల్, ఉపాధ్యాయుల డైరీలు, లెసన్ ప్లాన్స్, పాఠశాలలో గల పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఆయన పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ కిడ్స్ పంపిణీ



**అయినవిల్లి జూలై 26 (ఆంధ్రపత్రిక):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం వీరవల్లి పాలెం గ్రామంలో శ్రీ ముద్రగడ నాగయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ కిడ్స్ ప్రధానోపాధ్యాయులు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన వీరవల్లి పాలెం సర్పంచ్ ,రాష్ట్ర సర్పంచుల సమైక్య ప్రధాన కార్యదర్శి సలాది బుచ్చిరాజు పంపిణీ చేసినారు. గౌరవ అతిథిగా మాజీ ఎంపీపీ సలాది పుల్లయ్య నాయుడు హాజరైనరు. ఈ సందర్భంగా సర్పంచ్ బుచ్చిరాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులకు కూడా కార్పొరేటర్ స్థాయి విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలలో జరుగుతుందని, విద్యార్థిని విద్యార్థులకు కావలసినటువంటి సామాగ్రిని ప్రభుత్వం పూర్తిస్థాయిలో ప్రతి పాఠశాలకు పంపిణీ చేయుట జరుగుతున్నదని, మంచి చదువులు చదువుకోవడం వల్ల ఉన్నత స్థితికి చేరుకొని గ్రామానికి, మన మండలానికి, జిల్లాకి, రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినీ విద్యార్థులను కోరినారు.ఈ కార్యక్రమంలో 400 మంది విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ కిడ్స్ పంపిణీ చేసినారు. మాజీ ఎంపీపీ సలాది పుల్లయ్య నాయుడు, తెలుగు యువత అధ్యక్షులు మేడిశెట్టి అంజిబాబు, వీరవల్లిపాలెం తెలుగుదేశం గ్రామ కమిటీ అధ్యక్షులు మేడిశెట్టి సత్తిబాబు, జనసేన పార్టీ అధ్యక్షులు పురంచెటి అరుణ్ కుమార్ ,మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ ముద్రగడ సూర్యభవాని, గ్రామ పెద్దలు ముద్రగడ నాగేంద్రప్రసాద్, ముద్రగడ సీతారామ వెంకట్రావు, బిజెపి కిషన్ మోర్చా నాయకులు అడపా వీరేశ్వర రావు, ప్రధానోపాధ్యాయులు అడబాల సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఎన్. రాజబాబు, ఎస్పీ వెంకట్రావు, కే.మెహర్ వాసు, ఏ. ఎక్స్ .సుబ్బారావు, పీహెచ్. సుమలత, జెఎస్ సీతాకుమారి, తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి రూ.5 వేలు ఇవ్వాలి

గోదావరి వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి

వైసీపీ మండల కమిటి డిమాండ్.



**వి.ఆర్.పురం.జూలై 26 (ఆంధ్రపత్రిక):** మండలంలో శబరి గోదావరి వరదలు వచ్చి మండల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వీరిని అన్ని విధాలుగా ఆదు కోవాలని మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు, ఎస్. సి. సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు, ది. 26/07/2024 అనగా శుక్రవారం నాడు వైసీపీ మండలం నాయకులు రేఖపల్లి సచివాలయం పక్కన ఏర్పాటు చేసిన ఫ్లడ్ రిలీఫ్ సెంటర్ కు వెళ్లి బాధితులతో మాట్లాడటం జరిగినది. తధనంతరం నాటు పడవలపై వరద ప్రభావిత గ్రామలైన శ్రీరామగిరి వెళ్లి గుట్టలపై గుడరాలు వేసుకొని వున్నా వరద బాధితులను పరామర్శించారు. ఈ సందర్బంగా మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు మాట్లాడుతూ శ్రీరామగిరి గ్రామస్థులందరికి టార్పాలిన్ లు దోమ తెరలు, నిత్యావసర సరుకులు, అందించాలని అలాగే వి. ఆర్. పురం మండలంని వరద మండలం గా గుర్తించి వరద బాధితులందరికి తక్షణమే సహాయంగా 5000 వేలు రూపాయలు ప్రతి ఇంటికి ఇవ్వాలని, వారన్నారు, అన్నిటికంటే ముఖ్యంగా ముంపుకు గురి అయ్యో గ్రామాలకు పోలవరం నష్టం పరిహారం అందించి నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకోవాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కార్యదర్శి, బొడ్డు సత్యనారాయణ, మండల వైస్ ప్రెసిడెంట్ చిక్కాల బాలు,మండలం నాయకులు ముత్యాల గౌతమ్, చీమల కాంతారావు, రేవు బాలరాజు, మోడెం.నరేష్, ముత్యాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సోంపురం జడ్పీ హైస్కూల్లో శిక్ష సప్తాహ కార్యక్రమం



**వేపాడ, జూలై 26 (ఆంధ్రపత్రిక):** స్కిల్లింగ్ అండ్ డిజిటల్ ఇనిషియేటివ్ డే సందర్భంగా మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి.పి.ఏ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్ష సప్తాహ కార్యక్రమాన్ని ఎంఈఓ పి.బాల భాస్కరరావు శుక్రవారం సందర్శించారు. అనంతరం ఆయన పాఠశాలలో గల ఐ.ఎఫ్.పి ప్యానల్స్, కంప్యూటర్లు,టాబ్స్ మొదలగు డిజిటల్ పరికరాల పనితీరును పరిశీలించారు. డిజిటల్ విధానం పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అలాగే డిజిటల్ బోధనపై విద్యార్థులకు ఆసక్తిని పెంపొందించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించి వారితో పలు విద్యా కృత్యాలను చేయించారు. పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవిశంకర్, తదితర పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండండి

గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టండి

టిడిపి నాయకులు కోలా ఏసుబాబు, పిట్టా అరుణ్



**గోకవరం, జులై 26 (ఆంధ్రపత్రిక):** వర్షాకాలం దృష్ట్యా గ్రామంలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న వేళ తక్షణమే గ్రామంలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని, డ్రైనేజీలలో మురుగు నిల్వ ఉండకుండా డ్రైనేజీల్లో పూడిక తీసి మురుగునీరు పారుదల అయ్యేలా చూడాలని పంచాయతీ కార్యదర్శి శివకి, సచివాలయం కార్యదర్శి ప్రణవ్‌కు అచ్చుతాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోలా ఏసుబాబు, టిడిపి నాయకులు పిట్టా అరుణ్ సూచించారు. రోడ్ల వెంట మురుగునీటి కుంటల్లో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియావంటి అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున దోమల నివారణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. నీటి కాలుష్యాన్ని నివారించి, సురక్షితమైన తాగునీటిని ప్రజలకు అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారుల వెంట చెత్త చెదారం లేకుండా చూడాలన్నారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలని సూచించారు.

# ప్రశాంతంగా వినాయక ఉత్సవాలు నిర్వహిద్దాం

## -జిల్లా ఎస్పీ రత్న



హిందూపురం, జులై 26 ( ఆంధ్రపత్రిక ): రాబోవు సెప్టెంబర్ మాసంలో హిందూపురంలో జరుగు వినాయక చవితి ఉత్సవాలు విజయవంతం చేయడానికి ప్రజలందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ రత్న పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్ లో డీఎస్పీ కంజాక్షన్ అధ్యక్షతన వినాయక విగ్రహాల మండపాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవాల శాంతి కమిటీ సమావేశానికి జిల్లా ఎస్పీ హాజరై పలు సూచనలు సలహాలు సూచించారు. రాబోవు సెప్టెంబర్ లో నిర్వహించే వినాయక ఉత్సవాలు ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని, ప్రధానంగా వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం శాంతియు తంగా అందరికీ ఆమోదయోగంగా ఉండే విధంగా నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. గతంలో జరిగిన చిన్న చిన్న పొరపాట్లు జరగకుండా ముందు జాగ్రత్తగా వాటన్నిటిని సరిదిద్దుకొని వినాయక నిమజ్జన కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. వినాయక నిమజ్జన కార్య క్రమంలో ప్రధానంగా నిర్వాహకులు, ప్రముఖులు, ప్రజలు నియమ నిబంధనలు పాటించాలని పేర్కొ న్నారు. నిమజ్జన కార్యక్రమం పర్వదినాన ఎవరికి ఎలాంటి ఆటంకం లేకుండా దిగ్విజయంగా నిర్వహి ంచాలని, పోలీస్ శాఖ, మున్సిపల్, విద్యుత్ శాఖ తదితర శాఖల అధికారులందరూ సమన్వయం పాటించి వినాయక విగ్రహాల



నిమజ్జన కార్యక్రమం జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, హిందూపూర్ వన్ టౌన్ సిఐ శ్రీనివాసులు, రూరల్ సీఐ లు వీరన్న, శ్రీనివాసులు, ఎలక్ట్రికల్ ఏ ఈలు, పట్టణ నాయకులు డి.ఈ రమేష్, ఆదర్శ్, అమర్, శ్రీధర్, అంజినప్ప, దుర్గా నవీన్, సురేష్ తో పాటు వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేత



హిందూపురం, జులై 26 ( ఆంధ్రపత్రిక ) :ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సౌజన్యంతో భవిత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తీర్ణులైన దివ్యంగ విద్యార్థు లకు ప్రతిభా పురష్కారాలు అందించారు. భవిత పాఠశాల నందు ఎంఈఓ గంగప్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిఈఓ మీనాక్షి ,మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, డివైఈవో రంగస్వామి, ఐఈడి కోఆర్డినేటర్ ఆనందబాబు, మున్సిపల్ కౌన్సిలర్ డిఈ రమేష్ కుమార్, మంగేశ్, హెచ్ఎంలు సామ్రాజ్యం, రమాదేవి, ఎంఈఓ 2 ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగవైకల్యం ఎవరికి శాపం కాదని ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిపిస్తే వారు అన్ని రంగాల్లో ముందుకు దుసుకెళ్తారని పేర్కొన్నారు. అంగవైక ల్యం కలిగిన అనేకమంది పట్టుదల, ఆత్మవిశ్వాసంతో రాణించి ఉన్నత శిఖరాల అదిరోహించడం ఎన్నో ఉదాహరణలు పేర్కొన్నారు.విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపించి వారిని పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్లు కావడానికి కృషిచేసిన భవిత పాఠశాల ఆర్ పి లు లలిత, నందిని, గంగరత్నమ్మలను కొనియాడి వారిని అభినందించారు. అనంతరం చిన్నారులకు శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తరపున చిన్నారులకు పదివేల రూపా యలు నగదును వారు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంఓ మహేంద్ర రెడ్డి, భవిత పాఠశాల పర్సన్స్ లలిత, నందిని, చిన్నాన్న, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన సబ్ కలెక్టర్ అపూర్వ భరత్



హిందూపురం, జులై 26 ( ఆంధ్రపత్రిక ) : పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ శుక్రవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి ఆసుపత్రి వైద్య సేవలు, ఆసుపత్రి సమస్యలపై వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓపి విభాగం, మెడిసిన్ స్టోర్ రూమ్ ను పరిశీలించి వైద్య సేవలు గురించి రోగులకు, అన్ని రకాల మందులు ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి పట్ల ప్రత్యేక దృష్టి సారించినట్లు సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ పేర్కొన్నారు. సక్రమమైన పద్ధతిలో వైద్య సేవలు అందించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# కార్గిల్ వీరులకు ఘన నివాళి



గూడూరు ,జులై 26 (ఆంధ్రపత్రిక) : గూడూరు పట్టణంలోని శ్రీ గాయత్రి హైస్కూల్ నందు కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు తుపాకీ ఆకారంలో కూర్చోని కార్గిల్ యోధులకు సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శివ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం అమరులైన సైనికులను ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. వారి త్యాగాలు మరువ లేనివి అన్నారు. అనంతరం కార్గిల్ విజయ్ దివస్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమం లో విద్యార్థులు , సిబ్బంది పాల్గొన్నారు.

# కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆషాడం పూజలు



చౌడేపల్లి,జూలై29(ఆంధ్రపత్రిక): స్థానిక కనికాపరమేశ్వరి ఆలయ ంలో ఆషాడం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి విశేష అభిషేకము అలంకరణ భావించారు. అనంతరం ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని, అమ్మవారిని గోరింటాకుతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఇస్సా నాగలక్ష్మి, వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు ఉషారాణి, కార్యదర్శి పుష్పలత, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలు మరువరానివి

## బిజెపి జిల్లా కార్యదర్శి, గూడూరు రవికుమార్ రెడ్డి




నందికొట్కూరు,జులై 26 ( ఆంధ్రపత్రిక ) : దేశ భద్రత కోసం, ప్రాణాలు సైతం త్యాగం చేసి అమరులై చిరస్థాయిగా నిలిచిన సైనికుల సేవలు మరువరానివని బిజెపి జిల్లా కార్యదర్శి గూడూరు రవికుమార్ రెడ్డి అన్నారు, శుక్రవారం పట్టణం లోని భారతీయ జనతా యువమోర్చా యువ నాయకులు, కరణం,మధు కుమార్ ఆధ్వర్యంలో శ్రీ చౌడేశ్వరి ఆలయం నుంచి పటేల్ సెంటర్ వరకు కార్గిల్ విజయ సంకల్పయాత్ర ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా, నందికొట్కూరు బిజెపి కోఆర్డినేటర్ చల్ల దామోదర్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి గూడూరు రవికుమార్ రెడ్డి లు మాట్లాడుతూ కార్గిల్ విజయసంకల్పయాత్ర, కార్గిల్ విజయ్దివస్ జరిగిన దని, పొరుగు దేశమైన పాకిస్తాన్ కుట్రపూరితమైన భారతదేశ భూభాగాన్ని కొన్ని వందల కిలోమీటర్లు ఆక్రమించుకో నీ, మన దేశ సైన్యం కొన్ని వేల అడుగున ఎత్తున ఉన్న పాకిస్తాన్ సైన్యాన్ని ఎంతో వీరోచితంగా పోరాడి, 527 మంది ప్రాణా లు సైతంకోల్పోగా, 3,000 మందిపైగా గాయపడ్డారు, అటువంటి అమరవీరుల జ్ఞాపకార్థం కేంద్ర ప్రభుత్వం, కార్గిల్ విజయ దినోత్సవం గా జులై 26న ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, బిజెపి సీనియర్ నాయకులు రామచంద్రుడు, అశ్విని కుమార్, ఉమామ హేశ్వరరావు, మండల బిజెపి నాయకులు సంపంగి వెంకటేశ్వర్లు, శంకర్, ఆరుద్ర స్వామి ఆర్ఎస్ఎస్, అశోక్ వర్ధన్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు బాలయ్య, శ్రీకాంత్,మధు కుమార్, రవి, శ్రీధర్, సత్యమయ్య, రాముడు, విజయుడు నాగరాజు, బిజెపి నాయకులు కార్యకర్తలు యువమోర్చా నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

## విద్యార్థుల సంక్షేమాన్ని గాలికొదిలేసిన జిల్లా సంక్షేమ శాఖ అధికారులు-అధికారులు స్పందించే వరకు ఉద్యమాలు నిర్వహిస్తాం: ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్



మంత్రాలయం,జులై 26 ( ఆంధ్రపత్రిక ) : మంత్రాలయం మండలంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం సమస్య లకు నిలయంగా మారిందని, విద్యార్థుల సమస్యలను సంక్షేమ శాఖ అధికారులు గాలికి వదిలేశారని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్ ఆరోపించారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహి ంచారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారులు ఘోరంగా విఫలం చెందాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతి గృహానికి గత కొన్ని సంవత్సరాలుగా ఇంచార్జ్ గా, ఇతర వసతి గృహ వార్డెన్ లకు అదనపు బాధ్యతలు అప్పజెప్పు, విద్యార్థులకు సమస్య వస్తే చెప్పుకునేందుకు వార్డెన్ కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహంలో మౌలిక సదుపాయాలు కరువయ్యాయని, మరీ ముఖ్యంగా మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటికి మరమ్మత్తులు చేయించడం లేదని వారు అన్నారు. వసతిగృహానికి అవసరమైన కుక్,కమాటి, వాచ్మెన్, ట్యూటర్లు కూడా లేరని, దీంతో విద్యార్థులే వివిధ సందర్భాల్లో ఆ పాత్రలు పోషించి, కాలం వెలదీస్తున్నారని అన్నారు. ఇంఛార్జ్ వార్డెన్ గా బాధ్యతలు నిర్వహించేవారు సుదూర ప్రాంతాలకు సంబంధించిన వారై ఉన్నారని, వారు కేవలం మూడు లేదా ఐదు రోజులకు ఒకసారి వచ్చి సందర్శించి,వెళ్లిపోతున్నారని దీంతో విద్యార్థులు సమస్యలు వచ్చిన తీర్చే నాధుడు లేరని అన్నారు. అంతేకాకుండా వసతిగృహంలో ఫ్యాన్లు, దుప్పట్లు లేకపోవడంతో, క్రిందనే విద్యార్థులు నిద్రిస్తున్నారని అన్నారు. అదేవిధంగా బాలికల వసతి గృహంలో విద్యార్థులకు పహార గోడ లేకపోవడంతో విద్యార్థినీ లకు రక్షణ కరువైందని అన్నారు. కావున తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండల కేంద్రంలో ఉన్న బాలుర బాలికల వసతిగృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, దస్తగిరి రాజు వీరేష్ రాము పాపయ్య పాల్గొన్నారు.

# రాహుకాల అభిషేకానికి విశేష స్పందన

## - అధిక సంఖ్యలో హాజరైన భక్తులు



చౌడేపల్లి,జూలై26(ఆంధ్రపత్రిక): శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు శుక్రవారం లోక సుభక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. రాహుకాల అభిషేకానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. ఉదయాన్నే ప్రధాన అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకము, అలంకరణ గావించారు. అనంతరం రాహుకాల సమయంలో 19 జంటల సమక్షం నందు రాహుకాల అభిషేకాన్ని నిర్వహించారు. పాత కళ్యాణ కట్ట వద్ద భక్తులకు శుక్రవారం ఉచిత అన్న ప్రసాద శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పలమనేరు కు చెందిన నవీన్, ఉచిత అన్న ప్రసాదానికి కూరగాయలు విరాళంగా అందించారు. ఆలయ ఇఓ మరియు ఉప కార్యనిర్వాహణాధికారి ఏకాంబరం అర్చక, అధికార, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్గిల్ యుద్ధంలో వీరుల త్యాగాలు మరువలేనివి




హిందూపురం, జులై 26 ( ఆంధ్ర పత్రిక ) : కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రవితేజ రెడ్డి అధ్యక్షతన బాలయేసు డిగ్రీ కళాశాలలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హిందూపురం పురపాలక సంఘం వైస్ చైర్మన్ బలరాం రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి, శ్రీ సత్యసాయి జిల్లా ఇన్చార్జ్ శివ రాయల్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్గిల్ యుద్ధం జరిగి 25 సంవత్సరాలు పూర్తవుతుంది కానీ సైనికుల పోరాటం చిరస్మరణీయమన్నారు. దేశం కోసం వారు చేసిన ప్రాణ త్యాగాలు ప్రతి ఒక్కరులను దేశభక్తిని నింపే అంశం వారిని స్ఫూర్తిగా తీసుకొని వారు చూపిన దేశభక్తి భారత బావి తరాలకు తెలియాలన్నారు. కార్గిల్ యుద్ధ సమయంలో ఒక్కొక్క సైనికుడు చేసిన సాహసాల గురించి విద్యార్థులతో చర్చించడం, కార్గిల్ యుద్ధ సమయంలో ఒక్కొక్క సైనికుడు చేసిన సాహసాల గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. అనంతరం సైనికులకు నివాళులర్పించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమాలకి అడిగిన వెంటనే సహకరించిన బాల యేసు కళాశాల యజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జియావుల్లా, అశ్వత్ నారాయణ, హరి, బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ జయకృష్ణ, ప్రధాన కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షులు రవి, కార్తీక్, రాఘవేంద్ర, హరి, వినయ్, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బనవాసిలో కెవికేల స్వర్ణోత్సవ వేడుకలు



ఎమ్మిగనూరు, జూలై 26 (ఆంధ్రపత్రిక): కృషి విజ్ఞాన కేంద్రాలను స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం నందు కెవికేల స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. దేశంలో మొదటి కృషి విజ్ఞాన కేంద్రంను పాండిచ్చేరిలో స్థాపించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రము, బనవాసి వారు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా స్వర్ణోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు .అనంతరం కెవికెప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్. కె. రాఘవేంద్ర చౌదరి స్వర్ణోత్సవ జ్యోతిని అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం బనవాసిలో సాధించిన కార్యక్రమాలు. ప్రాముఖ్యత గురించి వివరించారు. పాండిచ్చేరిలో తొలిసారిగా కృషి విజ్ఞాన కేంద్రాన్ని స్థాపించడం జరిగింది. ప్రస్తుతం దేశంలో మొత్తం 731 కృషి విజ్ఞాన కేంద్రాలు వున్నాయన్నారు.కేంద్రాల రైతులందరికి మరింత చేరువలో కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రైతులు వివిధ పంటలలో యాజమాన్య పద్ధతులు మరియు సస్య రక్షణ పై వివరించారు , పశు వైద్య శాస్త్రవేత్త ఆవులు మరియు గేదలలో వర్షాకాలం సోకె కాలు గాలి కుంటూ మరియు బొబ్బ రోగానికి టీకా వేసుకోవాలి అలాగే గొర్రె లలో నీలి నాలుక వ్యాధి టీకా వేసుకోవాలని సూచించారు. ఉద్యావన శాస్త్రవేత్త మాట్లాడుతూ మిరప మొక్కలు ఉద్యావన పంటల పెంపకం గూర్చి యాజమాన్యం గూర్చి వివరించారు. సాయిల్ టెస్టింగ్ ఇన్చార్జి మాట్లాడుతూ మట్టి నమూనా ప్రాముఖ్యత , మట్టి ఎలా సేకరించాలి , మట్టి పరీక్షా వల్ల ఉపయోగాల గూర్చి వివరించారు అధిక సంగ్రత పద్ధతి పై ప్రతి సాగులో మెలుకువలు దాని వల్ల వచ్చే లాభాలు పందిరి వివరణ పై అవగాహన కల్పించారు. ప్రవేట్ కంపెనీ కారోమెండల్ డ్రోన్ వినియోగం పై విధాన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. నిరంజన్ రెడ్డి , డా మౌనిక , అగ్రికల్చర్ ఆఫీసర్ డా వరప్రసాద్. పెద్దకడబూరు, కేవీకే స్టాఫ్ , రైతులు. అధమ గ్రోమోర్ ఇతరులు పాల్గొన్నారు .

# ఇటుక బట్టీలకు తరలిపోతున్న మట్టి

## ధ్వంసం అవుతున్న పూడి,పెన్నలపాడు రహదారి



తొట్టంబేడు,జూలై 26 (ఆంధ్ర పత్రిక): పూడి గ్రామా రెవిన్యూ సరిహద్దుల్లో ఎస్టి కాలనీ సమీపంలో ఉన్న పరమటి చేను పంట పొలాలలో మట్టిని పదుల సంఖ్యలో ట్రాక్టర్లల ను ఒకేసారి పెట్టి ప్రోక్లైన్ సాయంతో మట్టిను శ్రీకాళహస్తి పట్టణ శివారుల ఉన్న ఇటు క బట్టీలకు తరలిస్తున్నారు. వాహనదారులు, విద్యార్థులు రోడ్డుపై రావాలంటే దుమ్ము దూళితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దీని ఫలితంగా ఆర్ అండ్ బి రహదారి పూర్తిగా చిన్న బిన్నం అవుతున్నది అధికారులు అధికారులు స్పందించి ఆర్ అండ్ బి రోడ్లను కాపాడవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

# కార్గల్ విజయ్ దివాస్ వేడుకలు

## పిల్లలు విద్యతో పాటు దేశభక్తి వుండాలి : ప్రిన్సిపాల్



ఎమ్మిగనూరు. జూలై 26 (ఆంధ్రపత్రిక): పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో చదువుతున్న పిల్లలు విద్యతో పాటు దేశభక్తి భావాలు కలిగి వుండాలని హైస్కూల్ ప్రిన్సిపాల్ మాచాని కవిత పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో రాయలసీమ జోనల్ సీఈవో అనిల్ కుమార్ ఆదేశాల మేరకు భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ మాచాని కవిత ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ బిఎస్ఎఫ్ జవాన్ ఆపరేషన్ విజయ్ మెడల్ అవార్డు గ్రహీత, షేక్ మహమ్మద్ ఇస్మాయిల్ హాజరయ్యారు. అనంతరం ఆర్మీ జవాను ను సన్మానించారు ఈ సందర్భంగా షేక్ మహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ సైనికు డు అంటే సరిహద్దు ప్రాంతంలో కాపు కాసే వ్యక్తి కాదన్నారు. దేశంలో ఉన్న ప్రతి వ్యక్తి కూడా ఉత్తమ పౌరుడుగా ఉండి సైనికు డిగా మారవచ్చునన్నారు.విద్యార్థి దశ నుంచే దేశభక్తి పెంపొం దించుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి మత ప్రమేయం లేకుండా అందరూ దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. హైస్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా బోధనలో దేశం కోసం బోర్డర్ లో విధులు నిర్వహించే సైనికులు, వారి త్యాగాల గురించి అర్థం అయ్యేవిదంగా చెప్పాలన్నారు. మనం ఇక్కడ ప్రశాంతంగా ఉన్నా ము అంటే సరిహద్దులో సైనికులు వల్లనే అని తెలిపారు.. ఇలాం టి కార్యక్రమలు నిర్వహించడంలో భాష్యం యాజనాన్యం ఎప్పు డు ముందు ంటుందన్నారు. అనంతరం విద్యార్థులు విన్యాసాలు పిరమిడ్ ఆకృతి విన్యాసం ఎంతగానో ఆకట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అనురాధ , వైస్ ప్రిన్సిపాల్ నాగరాజ్ ల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఇలగనూరులో ఆధార్ సేవల క్యాంపు



తొట్టంబేడు,జూలై 26 (ఆంధ్రపత్రిక): ఆధార్ ప్రత్యేక క్యాంపులో భాగంగా శుక్రవారం మండలంలోని ఇలగనూరు పంచాయతీలోని సచివాలయంలో ఆధార్ సేవలు కొనసాగాయి. ఉన్నత అధికారుల ఆదేశం ప్రకారం ఈ క్యాంపులో 0-5 నుంచి సంవత్సరాలు వయసు కలిగిన పిల్లలు 5 సంవత్సరాలు పైబడిన వారు బయోమెట్రిక్ అప్డేట్, ఫోన్ నెంబర్ అనుసంధానం వంటివి 30 మంది వినియోగించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ వి.ఎం థామస్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా!

పాలసముద్రం మండలం జులై 25(ఆంధ్రపత్రిక):ఈ నెల 27 న జీడీ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ ఆధ్వ ర్యంలో అమరరాజ బ్యాటరీ కంపెనీకి చెందిన మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా భీమనేని చిట్టిబాబు మాట్లాడుతూ ఈ నెల 27న పాలసముద్రం మండలం కృష్ణజిమ్మాపురం పంచాయతీ రేవా రిసార్ట్లో ఎమ్మెల్యే థామస్ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని. నియోజకవర్గంలో అర్హులైన 10వ తరగతి నుంచి అన్ని రకాల విద్యార్హతలతో కూడిన నిరుద్యోగ యువతి యువకులు దరఖాస్తులు చేసుకోవచ్చని రిజిస్ట్రేషన్‌కు అదే రోజు ఉదయం 8 గంటలకు తమ జిరాక్స్ పత్రాలతో యువతి యువకులు రేవా రిసార్ట్లో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

# అంతరిక్షంలోనే సునీతా విలియమ్స్

(మొదటిపేజీ తరువాయి)

విలియమ్స్‌తో పాటు బుచ్ విల్మోర్ .. స్పేస్ స్టేషన్‌లోనే చిక్కుకున్నారు. అంతరిక్ష కేంద్రానికి వెళ్లి జూన్ మధ్యలోనే తిరిగి రావాల్సిన ఇద్దరు వ్యోమగాలు.. బోయింగ్ వ్యోమనౌకలో థ్రస్టర్ ఫెయిల్యూర్‌తో అక్కడే ఉండిపోయారు. బోయింగ్ స్టార్‌లై నర్ క్యాప్సూల్‌లో.. హీలియం వాయువు లీకవుతున్నట్లు కూడా గుర్తించారు. దీంతో ఆ ఇద్దరు వ్యోమగాములను నాసా అక్కడే ఉంచేసింది. వ్యోమగాములు ఎప్పుడు తిరిగి వస్తారో తెలియదని, ఇంకా ఆ తేదీని నిర్ణయించలేదని నాసా కమర్షియల్ క్రూ ప్రోగ్రామ్ మేనేజర్ స్టీవ్ స్టిచ్ తెలిపారు. స్టార్‌లైనర్‌లోనే విల్మోర్, విలియమ్స్‌ను తీసుకురావడం తమ లక్ష్యం అని పేర్కొన్నారు. స్టార్‌లైనర్ వ్యోమనౌకలో సమస్యలు ఉత్పన్నమైన నేపథ్యంలో.. బ్యాకప్ ఆప్షన్లను కూడా పరిశీలిస్తున్నట్లు స్టిచ్ వెల్లడించారు. స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ క్యాప్సూల్ ద్వారా కూడా వ్యోమగాములను వెనక్కి తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతున్నట్లు తెలుస్తోంది. నాసా వద్ద ఎప్పుడూ ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఉంటా యన్నారు. స్టార్‌లైనర్‌లో ఉన్న అయిదు థ్రస్టర్లు విఫలం అయ్యాయని, జూన్ ఆరవ తేదీన స్పేస్‌స్టేషన్‌తో డాకింగ్ సమయంలో ఈ సమస్య వచ్చినట్లు ఇంజినీర్లు చెప్పారు. దీంట్లో నాలుగు థ్రస్టర్లను రీయాక్టివేట్ చేసినట్లు నాసా పేర్కొన్నది. స్టార్‌లైనర్‌లోని థ్రస్టర్లను ఈ వారం చివరలో పరీక్షిస్తామని, మరింత డేటా సేకరించి సమీక్ష నిర్వహించనున్నట్లు బోయింగ్ అధికారి మార్క్ నప్పి తెలిపారు.

# సుల్తాన్‌పూర్ కోర్టుకు రాహుల్

(మొదటిపేజీ తరువాయి)

శుక్లా మాట్లా డుతూ.. కాంగ్రెస్ నేతపై వచ్చిన ఆరోపణలన్నీ అవాస్తవమని, రాజకీయ దురుద్దేశంతో, తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ఈ కేసు నమోదు చేశారని తెలిపారు. కోర్టు అడిగిన ప్రశ్నలకు రాహుల్ తన స్టేట్‌మెంట్ రికార్డు చేసినట్లు పేర్కొన్నారు. వాదనల అనంతరం కోర్టు తదుపరి విచారణను ఆగస్టు 12కు వాయిదా వేసింది. ఆగస్టు 12న రాహుల్ మరోసారికి కోర్టుకు హాజరై సాక్ష్యాలను సమర్పించనున్నారు.కాగా 2018 కర్ణాటక ఎన్నికల సమయంలో బెంగళూరులో జరిగిన ర్యాలీలో రాహుల్ పాల్గొని కేంద్రమంత్రి అమిత్‌షాపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ.. అప్పటి సుల్తాన్‌పూర్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడిగా ఉన్న విజయ్ మిశ్రా అదే ఏడాది ఆగస్టు 4 జిల్లా కోర్టులో రాహుల్ పై పరువు నష్టం కేసు నమోదు చేశారు. ఓ హత్య కేసులో అమిత్ షా నిందితుడు అని రాహుల్ వ్యాఖ్యానించినట్లు విజయ్ మిశ్రా ఆరోపించారు.రాహుల్ ఆ ర్యాలీలో..'బీజేపీ అధ్యక్షుడు ఓ హత్యకేసులో నిందితుడనే విషయాన్ని దేశంలోని ప్రజలు మర్చిపోతున్నారు. అదే నిజం. నిజాయితీ, మర్యా ద, గురించి మాట్లాడే పార్టీకి.. హత్య ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తి అధ్యక్షుడిగా ఉన్నారు. అమిత్ షాపై హత్యా ఆరోపణలు వచ్చాయి, కాదా? సుప్రీంకోర్టు జడ్జి లోయా కేసును ప్రస్తావించింది. కాబట్టి అమిత్ షాకు పెద్దగా క్రెడిబిలిటీ లేదు. ఆయన హత్య నిందితుడని మర్చిపోవద్దు. "అని రాహుల్ వ్యాఖ్యానించారు.

# తగ్గుతున్న బంగారం ధరలు

(మొదటిపేజీ తరువాయి)

ముందుండడంతో ఆభరణాల కొనుగోలుకు డిమాండ్ పెరిగినట్లు వర్తకులు చెబుతున్నారు. సాధారణ రోజులతో పోలిస్తే సుమారు 20 శాతం మేర డిమాండ్ పెరిగినట్లు పేర్కొంటున్నారు. నగల గురించి ఆరా తీసే వారి సంఖ్య కూడా పెరిగిందంటున్నారు. దీంతో కొన్ని సంస్థలు ఆభరణాల తయారీదారుల సెలవులు కూడా రద్దు చేసినట్లు తెలుస్తోంది. ఎప్పటినుంచో బంగారం కొనాలనుకుంటున్నవారంతా ఇప్పుడు తమ కలను సాకారం చేసుకుంటున్నారని వర్తకులు చెబుతున్నారు. అయితే, ఒకేసారి డిమాండ్ పెరిగితే ప్రభుత్వం ఎక్కడ మళ్లీ సుంకాన్ని పెంచుతుందోనన్న భయాలూ కొందరు వర్తకుల్లో నెలకొనడం గమనార్హం. బడ్జెట్ తర్వాత స్థానిక మార్కెట్‌లో 10 గ్రాముల పసిడి ధర దాదాపు రూ.5 వేల మేర దిగొచ్చింది. కస్టమ్స్ సుంకాన్ని భారీగా తగ్గించడమే దీనికి ప్రధాన కారణం. దీంతో నగల దుకాణాల్లో ఒక్కసారిగా రద్దీ పెరిగింది. మరికొన్ని రోజుల్లో పండగల సీజన్ ప్రారంభం కానున్నవేళ బంగారాన్ని కొనుగోలు చేసేందుకు జనం పోటీపడుతున్నారు. బంగారం ధర భారీగా తగ్గిన నేపథ్యంలో బంగారంలో పెట్టుబడులు పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. బంగారంపై కస్టమ్స్ డ్యూటీని 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించడంతో దిగుమతి భారం తగ్గింది. పసిడి అక్రమరవాణాను అరికట్టేందుకు సుంకం తగ్గించాలన్న డిమాండ్ ఎప్పటినుంచో ఉంది. ఈ నేపథ్యంలో సుంకాన్ని తగ్గించడంతో సుమారు కిలోకు రూ.3.90 లక్షల వరకు ధర తగ్గడం గమనార్హం.

# మహనీయుల ఆదర్శాలను అనుసరించాలి

(మొదటిపేజీ తరువాయి)



అరవిందఘోష్ – హిందీ ఔర్ వికసిత భారత్ రెండు రోజుల సదస్సు ముగింపు సభలో గవర్నర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.హిందీ భాష వికాసానికి, భారతీయ సంస్కృతి ప్రచారానికి విశ్వ హిందీ పరిషత్ చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ వందేమాతరం రచించిన బంకించంద్ చటర్జీని, జనగణమన రచించిన రవీంద్రనాథ్ ఠాకూర్ ను దేశవ్యాప్తంగా కీర్తిస్తారని, కానీ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యను ఉత్తర భారతంలో పెద్దగా పట్టించుకోరని ఆవేదన వ్యక్తం చేసారు. చాలామందికి ఆయన పేరు కూడా తెలియదని, ఉత్తర భారతంలోని అన్ని రాష్ట్రాల పాఠ్యపుస్తకాలలో పింగళి వెంకయ్య జీవిత చరిత్రను చేర్చాలన్నారు. ఉత్తర భారతీయులు తామే అధికులమనే భావనను త్యజించాలని, అప్పుడే వికసిత భారత్ సంకల్పం నెరవేరుతుందని చెప్పారు. హర్యానా, ఛత్తీస్ ఘడ్, ఉత్తరాంచల్, జారండ్ రాష్ట్రాలకు చెందిన పార్లమెంటు సభ్యులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ హరిబాబు 10 గ్రంధాలను ఆవిష్కరించారు. పలువురు హిందీ అధికారులను సత్కరించారు. హిందీ పరిషత్ ప్రధాన కార్యదర్శి డా విపిన్ కుమార్ తో పాటు, దేశవిదేశాల నుండి వచ్చిన 500 మంది ప్రతినిధులలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన 50 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే పోరాడాలి

**అమరావతి,జూలై 26 (ఆంధ్రపత్రిక):** మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా రావాలంటే ఇంకో పదేళ్లు అయినా సమయం పడుతుందని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. ప్రజ లు జగన్‌కు ఓట్లేసి 11సీట్లయినా ఇచ్చింది అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించమని కానీ సింగిల్ కెమెరాతో ప్రెస్‌మీ ట్‌లు పెట్టడానికి కాదని తేల్చి చెప్పారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో శుక్రవారం పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... అభి మానించినా, అవమానించినా నిలదొక్కుకున్న వాళ్లే రాజకీయంగా ఉండగలరని జగన్ గ్రహించాలని అన్నారు. జగన్ ఇలాగే పోతే ఉన్న 11మంది కూడా ఒక్కరయ్యే ప్రమాదముందని అన్నారు. శ్వేతపత్రంలో చూపిన రూ.9.30 లక్షల కోట్ల అప్పు ఖచ్చితంగా పెరుగుతుందని తెలిపారు. ఇండియా కూటమి ప్రతినిధులతో రహస్య చర్చల కోసం ఢిల్లీ వెళ్లానని ధైర్యంగా జగన్ చెప్పొచ్చు కదా అని అడిగారు. ప్రతిపక్ష పాత్ర నిర్వర్తించలేనని సభలో చేతులెత్తేసి కోర్టులో ప్రతిపక్ష హోదా కావాలని అడుగు తారని విమర్శించారు. అసెంబ్లీలో అడగాల్సినవి ఢిల్లీ వెళ్లి అడుగాతానంటున్నారని ఎద్దేవా చేశారు. కనీసం 30మంది ఎమ్మెల్సీలను మండలికైనా పంపితే వాస్తవాలు తెలుసుకునేవారని చెప్పారు. రాష్ట్రంలో ఈ నిమిషం వరకూ జగన్ ప్రభుత్వంలో పోస్టింగ్‌లో వచ్చినా ఎస్‌ఐలు, సీఐలు, డీఎస్పీలుగా ఉన్న విషయం గ్రహించాలన్నారు. రాజకీయ హత్యలపై దమ్ముంటే జగన్ వివరాలు బయటపెట్టాలని పయ్యావుల కేశవ్ డిమాండ్ చేశారు.

# ధరణి సమస్యలపై లోతుగా అధ్యయనం

(మొదటిపేజీ తరువాయి)

శాశ్వత పరిష్కారం దక్కేలా చూడాలని అధికారులకు సూచించారు. ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని, సవరణలపై కొత్త సమస్యలు తలెత్త కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సవరణలపై ప్రజాభిప్రాయం పరిగణనలోకి తీసుకోవాలని, అఖిలపక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగా సమగ్ర చట్టం రూపొందించాలని, అవసరమైతే అసెంబ్లీలోనూ చర్చ పెడదామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ధరణిపై సచివాలయంలో సిఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ధరణి సమస్యల పరిష్కారం దిశగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షలో పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.ధరణిలో సమస్యలు, మార్పులు–చేర్పులు ఇతర అంశాలపై చర్చించిన సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ధరణి పోర్టల్ విషయంలో రైతులు నానా ఇబ్బందులు పడిన విషయం తెలిసిందే. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటివేమి ఉండకూడదని భావించిన రేవంత్.. శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నారు. సవరణలపై ప్రజాభిప్రాయం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకో వాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వివరించారు. ప్రజల అభిప్రాయాలు, సూచనల ఆధారంగా సమగ్ర చట్టం రూపొందించాలని సూచించారు. అవసరమైతే అసెంబ్లీలోనూ చర్చ పెడదామని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

# నేడు నీతి ఆయోగ్ సమావేశం

**న్యూఢిల్లీ, జూలై26 :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన 'నీతి ఆయోగ్' 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం శనివారంనాడు జరుగనుంది. న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో ఈ సమావేశం జరుగుతుందని శుక్రవారంనాడు ఒక అధికార ప్రకటన వెలువడింది. అయితే ఈ భేటీని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణకు బడ్జెట్‌లో అన్యాయానికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎపి సిఎం చంద్రబాబు సమావేశం కోసం డిల్లీకి బయలు దేరారు. 'వికసిత్ భారత్– 2047' అనే థీమ్‌తో, అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను రూపొం దించడంపై ఈ సమావేశం దృష్టి సారించనుంది. వికసిత్ భారత్ అ2047 విజన్ డాక్యుమెంట్ కోసం అప్రోచ్ పేపర్‌పై సమావేశం చర్చిస్తుందని ఆ ప్రకటన తెలిపింది.

# పాక్‌కు మోదీ హెచ్చరికలు

(మొదటిపేజీ తరువాయి)

మాటలు.. ఉగ్రవాదులను తయారుచేస్తున్న వారికి నేరుగా వినబడతాయి. ముష్కరులను పెంచి పోషిస్తున్న వారికి నేను చెప్పేది ఒక్కటే.. వారి దుర్మార్గపు కుట్రలు ఎన్నటికీ ఫలించవు. మా దళాలు ఉగ్రవాదాన్ని నలిపివేసి.. శత్రువులకు తగిన జవాబిస్తాయి అని మోదీ పాక్‌ను హెచ్చరించారు. కార్గిల్ యుద్ధానికి లద్దాఖ్ సాక్షిగా నిలుస్తుంది. అమరుల త్యాగాలకు గుర్తుగా విజయ్ దివస్ జరుపుకుంటున్నాం. మన బలానికి, సహనానికి, వాస్తవాలకు ఈ విజయగాథ నిదర్శనం. దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన సైనికులు చిరకాలం గుర్తుండిపోతారు. కార్గిల్ యుద్ధ సమయంలో సామాన్యుడిగా సైనికుల మధ్య ఉండే అదృష్టం నాకు దక్కింది. దేశం కోసం వారు చేసిన పోరాటం నా మదిలో నిలిచిపోయింది. లద్దాఖ్, జమ్మూకశ్మీర్ అభివృద్ధి కోసం ఎలాంటి సవాళ్లనైనా భారత్ అధిగమిస్తుంది. మరికొద్ది రోజుల్లో ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదేళ్లు పూర్తవుతాయి. ఇప్పుడు జమ్మూకశ్మీర్ ప్రజలు సరికొత్త భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్నారు. పెద్ద కలల గురించి మాట్లాడుకుంటున్నారు. ప్రస్తుతం కశ్మీర్ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలకు నిలయంగా ఉంది. ఈ భూలోక స్వర్గం శాంతి, సౌభ్రాతృత్వం వైపు వేగంగా పరిగెడుతోందని మోదీ తెలిపారు. అంతకుముందు, యుద్ధ స్మారకం వద్ద కార్గిల్ అమరవీరులకు ప్రధాని నివాళులర్పించారు. వీర జవాన్ల



కుటుంబసభ్యులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ నిర్మాణపనులను ప్రధాని మోదీ ప్రారం భించారు. టన్నెల్ నిర్మాణ ప్రాంతం వద్ద వర్చువల్‌గా తొలి బ్లాస్ట్ చేశారు. 4.1 కిలోమీటర్ల పొడవైన ఈ ట్విన్ ట్యూబ్ టన్నెల్‌ను 15, 800 అడుగుల ఎత్తులో నిర్మించనున్నారు. అత్యవసర పరిస్థితుల్లో సాయుధ దళాలను వేగంగా తరలించేందుకు, సైనిక సామగ్రిని చేరవేసేందుకు ఈ సొరంగం సమర్థంగా ఉపయోగపడనుంది. దీని నిర్మాణం పూర్తయితే ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన సొరంగంగా గుర్తింపు సాధించనుంది.పొరుగు దేశం పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ వార్నింగ్ ఇచ్చారు. 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ద్రాస్ సెక్టార్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పాకిస్థాన్ నేరాలకు పాల్పడి గతంలో విఫలం అయ్యిందని, కానీ ఆ చరిత్ర నుంచి ఆ దేశం ఏమీ నేర్చుకోలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ప్రచ్ఛన్న యుద్ధంతోనే ఆ దేశం జీవనం చేస్తోందని విమర్శించారు. తాను మాట్లాడే ప్రదేశం నుంచి ఉగ్రదాడులకు పాల్పడుతున్న ముఠా నేతలు తన స్వరాన్ని నేరుగా వింటారని, ఉగ్రవాదానికి ఊతం ఇస్తున్న దేశాలకు ఓ విషయాన్ని చెప్పదలుచుకున్నానని, ఆ దేశ కుంచిత ఆలోచనలు ఎన్నటికీ విజయవంతం కావు అని ప్రధాని తెలిపారు. పూర్తి స్థాయి దళాలతో ఉగ్రవాదుల్ని మా సైనికులు అణిచివేస్తారని, శత్రువుకు బలమైన సమాధానం ఇస్తామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. లడాఖ్ అయినా, జమ్మూకశ్మీర్ అయినా, అభివృద్ధికి అడ్డు వచ్చే ఎటువంటి సవాల్‌ను అయినా ఇండియా ఓడిస్తుందని మోదీ అన్నారు. ఆర్టికల్ 370ని రద్దు చేసి ఆగస్టు 5వ తేదీ నాటికి అయిదేళ్లు అవుతుందని, జమ్మూకశ్మీర్ ప్రజలు కొత్త భవిష్యత్తు, కొత్త కలల గురించి మాట్లాడుకుం టున్నారని తెలిపారు. మౌళిక సదుపాయాల అభివృద్ధి, పర్యాటక రంగం.. లడాఖ్, జేకేలో వేగంగా వృద్ధి చెందు తోందన్నారు. కశ్మీర్‌లో కొన్ని దశాబ్దాల తర్వాత సినిమా హాల్‌ను ఓపెన్ చేసినట్లు చెప్పారు. 35 ఏళ్ల తర్వాత శ్రీనగర్‌లో తాజియా ఊరేగింపు జరిగిందన్నారు.

# వరద బాధితుల్ని ఆదుకుంటాం

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. అయితే వైకాపా అధికారంలోకి వచ్చాక ఆదాయం తగ్గి అప్పులు పెరిగాయని చెప్పారు. రూ.9.74 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. తలసరి అప్పు రూ.1.44లక్షలుగా ఉందని చెప్పారు. వైకాపా హయాంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై శాసనసభలో ఆయన శ్వేతపత్రం విడుదల చేశారు. తమపై ప్రజల పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయబోమని చంద్రబాబు తెలిపారు. విభజన జరిగినప్పుడు చాలా సమస్యలు వచ్చాయి. గతంలో పింఛన్లు కూడా రావనే పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో పట్టణ ప్రాంతాలు చాలా తక్కువగా ఉన్నాయి. దీంతో ఆదాయం తక్కువ వస్తోంది. సమైక్యాంధ్రప్రదేశ్‌లో ఏపీకి 46 శాతం, తెలంగాణకు 54 శాతం ఆదాయం వచ్చింది. కంపెనీలు, ఆస్తులు హైదరాబాద్‌లో ఉన్నాయి. పునర్విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. సేవల రంగం అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. సేవల రంగం తెలంగాణకు వెళ్తే ఏపీకి వ్యవసాయం వచ్చింది. రాష్ట్రానికి సుదీర్ఘ తీర ప్రాంతం ఉండటం కలిసొచ్చే అంశం. అభివృద్ధి చేస్తే ఏపీ కూడా తెలంగాణతో సమానంగా ముందుకెళ్తుందని అన్నారు. పోలవరం పూర్తి చేస్తే ప్రతి ఎకరాకు సాగు నీరందుతుది. రూ.1667 కోట్లు ఖర్చు చేసి పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి చేశాం. పట్టిసీమ పూర్తి చేయడం వల్ల రూ.44 వేల కోట్ల ఆదాయం వచ్చింది. నాకు పేరొస్తుందని వైకాపా పాలనలో పట్టిసీమను కూడా సరిగా నిర్వహించలేదు. విజయవాడ, రాజ మహేంద్రవరం, తిరుపతి, కడప విమానాశ్రయాలు అభివృద్ధి చేశాం. రాష్ట్రంలో 8 లక్షల మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చాం. విశాఖ–చెన్నై, చెన్నై–బెంగళూరు పారిశ్రామిక కారిడార్లను అభివృద్ధి చేశాం. ఎన్ని ఇబ్బందులున్నా గతంలో సంక్షేమానికి బడ్జెట్‌లో 34 శాతం ఖర్చు చేశాం. పోలవరం ప్రాజెక్టు కోసం రూ.11,762 కోట్లు కేటాయించాం. తెదేపా అధికారంలో కొనసాగి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తయ్యేది. పోలవరంపై కేంద్రం నిపుణుల కమిటీ వేసింది. ప్రాజెక్టుకు ఇబ్బందులు లేకుండా ఉండాలంటే కొత్త డయాఫ్రం వాల్ నిర్మించాలని వారు సూచించారు. ఇప్పుడు రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రం వాల్ కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పోలవరం పూర్తయి ఉంటే రూ.45వేల కోట్ల ఆదాయం వచ్చేది. న్యూ ఎపిక్ సెంటర్ ద్వారా అమరావతి అభివృద్ధి చేస్తాం. గత అభివృద్ధి కొనసాగితే ఎపికి రాజధాని నిలయంగా మారేది. అమ రావతికి 30వేల మంది రైతులు 34,400 ఎకరాలు ఇచ్చారు. రాజధానిలో అభివృద్ధి కొనసాగి ఉంటే రూ.3లక్షల కోట్ల ఆస్తి, 7లక్షల ఉద్యోగాలు వచ్చేవి. అమరావతికి పూర్వ వైభవం తీసుకొస్తాం.గోదావరి వరద బాధితుల్ని ఆదుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. శుక్రవారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. తూర్పు, పశ్చిమగోదావరి, కోనసీమ, కాకినాడ, ఏలూరు జిల్లాలు వరద ప్రభావానికి గురయ్యాయని తెలిపారు. 4317 ఎకరాల్లో వరి పంట దెబ్బతింది. 1.06 లక్షల ఎకరాల్లో వరి నాట్లు ముంపునకు గురయ్యాయి. మొక్కజొన్న, పత్తి లాంటి పంటలు కూడా దెబ్బతిన్నాయి. అల్లూరి జిల్లాలోనూ కొన్ని చోట్ల వరద ప్రభావం ఉంది. ఇళ్లు నీట మునిగిన బాధితుల కోసం ప్రభుత్వం సహాయక శిబిరాలు ఏర్పాటు చేసింది. శిబిరాల్లో ఉన్న వారికి రూ.3వేల చొప్పున ఆర్థిక సాయం, 25 కేజీల బియ్యం, లీటర్ పామాయిల్, కందిపప్పు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు కేజీ చొప్పున అందిస్తాం.

# అన్వితా గ్రూప్ మరో అరుదైన రికార్డు

- "మాస్టర్ ఆఫ్ డవలప్ మెంట్ ఎక్సలెన్స్ అవార్డు-2024"ను సొంతం చేసుకున్న అన్విత గ్రూప్
- శృతి హాసన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న అన్వితా ఎండి అచ్యుతరావు బొప్పన
- రియాల్టీ దిగ్గజ ప్రముఖుల సమక్షంలో అవుట్ లుక్ బిజినెస్ స్పాట్ లైట్ రియాల్టీ అవార్డుల పంపిణీ





**అమరావతి, జూలై 26 (ఆంధ్రపత్రిక):** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో పాటు డల్లాస్, దుబాయ్ లలో నిర్మాణ రంగంలో గణనీయమైన విజయాలు నమోదు చేస్తున్న అన్వితా గ్రూప్ మరో అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. అవుట్ లుక్ బిజినెస్ స్పాట్ లైట్ రియాల్టీ అవార్డుల కార్యక్రమంలో మాస్టర్ ఆఫ్ డవలప్ మెంట్ ఎక్సలెన్స్ అవార్డు 2024ను సొంతం చేసుకుంది. హైదరాబాద్ హోటల్ తాజ్ కృష్ణ వేదికగా శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ సినీ కథానాయిక శృతి హాసన్ చేతుల మీదుగా అన్వితా గ్రూపు ఎండి అచ్యుత రావు బొప్పన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ ఇండస్ట్రీలో నూతన ఆవిష్కరణల స్వీకరణ అనే అంశంపై జరిగిన చర్చలో అచ్యుతరావు బొప్పన మాట్లాడుతూ నూతనత్వాన్ని స్వాగతిస్తూ అంతర్జాతీయ పోకడలకు అనుగుణంగా మార్పుకు సిద్ధం కావాలన్నారు. వినియోగదారుని ఆసక్తికి అనుగుణంగా భవన నిర్మాణాలు సాగినప్పుడు మంచి ఫలితాలు ఉంటాయన్నారు. అన్వితా గ్రూపు రానున్న కాలంలో కోటి చదరపు అడుగుల విస్తీర్ణాన్ని వినియోగదారులకు అందుబాటులోకి తీసుకు రానుందని వివరించారు. చర్చలో హానర్ హోమ్స్ డైరెక్టర్ స్వప్న కుమార్, నీమ్స్ బోరో గ్రూపు ఎండి కృష్ణ భార్గవ పాల్గొన్నారు. అవుట్ లుక్ బిజినెస్ ఎడిటర్ సుచేతనా రాయ్ కీలకోపన్యాసం చేయగా, అన్వితా గ్రూపు డైరెక్టర్లు సరిత కాకర్ల, అనూప్ బొప్పన, అన్విత బొప్పన తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జగన్ వ్యాఖ్యలు దారుణం

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి లోకేశ్ వ్యాఖ్యలు చేశారు. పీవీ నరసింహారావుకు భారతరత్నపై స్పందించమని జాతీయ మీడియా కోరితే విజయసాయి పేరు చెప్పి వెళ్లిపోయారన్నారు. రెడ్‌బుక్‌కు మాత్రం జాతీయ మీడియా వెంటపడి బతిమాలి, పిలిపించి మరీ ప్రచారం కల్పిం చారంటూ ఎద్దేవా చేశారు. గత ఐదేళ్ల కాలంలో జగన్ రెండు మీడియా సమావేశాలు పెడితే... 11 సీట్లు వచ్చాక నెల రోజుల వ్యవధిలో ఐదు మీడియా సమావేశాలు పెట్టారని చెప్పుకొచ్చారు.ఏపీ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారంతో ముగి సాయి. ఈ క్రమంలో అసెంబ్లీ చివరి రోజు కావటంతో విద్య, ఐటీ శాఖమంత్రి నారా లోకేష్‌కు వినతులు వెల్లువెత్తాయి. శుక్రవారం నాడు లోకేష్‌ను పలువురు నామినేటెడ్ పదవుల ఆశావహులు కలిశారు. ఈ సందర్భంగా తమ తమ బయోడేటాలు మంత్రికి ఆశావాహులు అందజేశారు. పార్టీ కోసం కష్టపడిన వారి సేవల్ని గుర్తుపెట్టుకుని అందరికీ న్యాయం చేస్తానని లోకేష్ వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఆయన అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. తన దగ్గర రెడ్ బుక్ ఉందని తానే దాదాపు 90 బహిరంగ సభల్లో చెప్పానన్నారు. తప్పు చేసిన వారందరి పేర్లు రెడ్ బుక్‌లో చేర్చి చట్ట ప్రకారం శిక్షిస్తామని చేసిన ప్రకటనకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. జగన్ చెప్పే అసత్యాలేవో అసెంబ్లీకి వచ్చి చెప్తే వాస్తవాలు తాము వివరిస్తాం కదా అని అన్నారు. జగన్ అసెంబ్లీకి వస్తే గౌరవంగా చూసుకుని వాస్తవాలు అర్థమయ్యేలా వివరిస్తామని తెలిపారు. వైసీపీ నేతల్లా కూటమి నేతలెవ్వరూ బూతలు తిట్టరని.. జగన్ కుటుంబ సభ్యుల్ని అగౌరవపరచరని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కాగా.. 'ఏపీలో హింసాకాండ' అంటూ ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ధర్నా నిర్వహించిన విషయం తెలిసిందే.

# ఎపిలో కొనసాగుతున్న అరాచకాలు

(మొదటిపేజీ తరువాయి)

క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం తిరోమనంలో వెళ్తోందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 52 రోజుల్లో రాష్ట్రంలో అక్రమాలు, ఆకృత్యాలు పెరిగిపోయాయని ఆరోపణలు గుప్పించారు. ప్రశ్నించే వాళ్లను అణచివేస్తున్నారు. వారిని ఇబ్బం దులకు గురి చేస్తున్నారు. విధ్వంస పాలన సాగుతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. బడ్జెట్ కూడా పెట్టలేని స్థితిలో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. పూర్తి స్థాయి బడ్జెట్ పెడితే బాబు హామీలకు లెక్కలు చూపాల్సి వస్తుంది. అందుకే బడ్జెట్ ప్రవేశపెట్టడానికి వెనకడుగేస్తున్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిందని అబద్దాలు ప్రచారం చేస్తున్నారు. బాబు పాలనలోనే రాష్ట్రం ఆర్థికంగా దిగజారిందని జగన్ అన్నారు. ఎన్నికల సమయంలో 14 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని చెబుతూ.. సూపర్ సిక్స్ హామీలు అని జగన్ విమర్శించారు. 'ఇప్పుడు అధికారం వచ్చాక అది చూపించడానికి ఇబ్బందులు పడుతున్నారు. గవర్నర్ ప్రసంగంలో రూ.10 లక్షల కోట్ల అప్పు అయ్యిందని చూపించారు. శ్వేత పత్రాలతో మభ్య పెట్టే యత్నం చేస్తున్నారు. ఆర్బీఐ, కాగ్, రాష్ట్ర బ్జడెట్ లెక్కల ప్రకారం 2024 జూన్ వరకు కూటమి సర్కార్ గద్దెనెక్కేవరకు రూ.5 లక్షల 18 వేల కోట్ల అప్పు మాత్రమే అయింది. చంద్రబాబు హయాంలో 21.63 శాతం దాకా అప్పు చేశారు. వైసీపీ హయాంలో 12.9 శాతం అప్పు చేశాం. కేంద్ర ఆర్థిక సర్వే మా ప్రభుత్వ పని తీరును మెచ్చుకుంది. బడెజెట్‌లోనూ ఈ లెక్కలన్నీ చెప్పాల్సి వస్తుందనే పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టడం లేదు. 14 లక్షల కోట్ల అప్పు ఉందని చెప్పడం సరికాదు' అని జగన్ అన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఎటు వైపు వెళ్తుందో ఆలోచించాలని, పురోగతి వైపు వెళుతుందా?.. తిరోగమనంలో వెళ్తోందా? గమనించాలని ఏపీ ప్రజలకు జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు ఇచ్చారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచకాలు, చంద్రబాబు విడుదల చేస్తున్న అబద్ధపు శ్వేత పత్రాలు, వైఎస్సార్‌సీపీ హయాంపై చేస్తున్న తప్పుడు ప్రచారాలపై తాడేపల్లిలోని తన కార్యాలయంలో జగన్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో గత 52 రోజు లుగా దాడులు, అత్యాచారాలు, ఆస్తుల ధ్వంసం కొనసాగుతోంది. ప్రశ్నించే వాళ్లను అణచివేసే ధోరణితో పాలన ముందుకు సాగుతోంది.

# టీచర్,పట్టభద్ర ఎమ్మెల్సీ ఓట్ల నమోదు

(మొదటిపేజీ తరువాయి)

జాబితా రూపొందించేలా షెడ్యూలు విడుదల చేయాలని నిర్ణయించినట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్ తెలిపారు. ఈ నెల 29న ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి ఓటర్ల రిజిస్ట్రేషన్‌కు ఈసీ.. నోటీసు విడుదల చేయనుంది.శ్రీకాకుళం–విజయనగరం–విశాఖ ఉపాధ్యాయ నియోజకవర్గానికి, కృష్ణా–గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్ల జాబితాలో పేర్ల నమోదుకు 2024 సెప్టెంబరు 30న ఎన్నికల సంఘం నోటీసు జారీ చేయనుంది. 2024 డిసెంబరు 30 నాటికి తుది ఓటర్ల జాబితా రూపొందిస్తామని సీఈవో కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. ఎమ్మెల్సీలు ఇళ్ల వెంకటేశ్వరరావు, కేఎస్ లక్ష్మణ రావు, పాకలపాటి రఘు వర్మ పదవీకాలం 2025 మార్చి 29తో పూర్తి అవుతుందని ఈసీ ప్రకటనలో వెల్లడించింది.

# ఉత్తరాఖండ్‌లో విరగిపడ్డ కొండచరియలు

**డెహ్రాడూన్,జూలై 26 :** భారీ వర్షాలు, కొండ చరియలు విరిగిపడుతుండడంతో 50మంది యాత్రికులు చిక్కుకుపోయిన ఘటన ఉత్తరాఖండ్‌లో చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడడంతో మార్కండ నదిపై నిర్మించిన తాత్కాలిక చెక్క వంతెన కొట్టుకుపోయింది. ఈనేపథ్యంలో గురువారం యాత్ర నిలిపివేశారు. దీంతో దాదాపు 50 మంది యాత్రికులు, స్థానికులు 11,473 అడుగుల ఎత్తులో ఉన్న మద్మహేశ్వర ఆలయం సమీపంలో చిక్కుకుపోయారు. కాగా గత కొద్దిరోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# డివైడర్లపై ఫ్లెక్సీలు తొలగించాలి

(మొదటిపేజీ తరువాయి)

మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. సచివాలయంలో రాష్ట్రంలోని 8 మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లతో మంత్రి సమావేశమ య్యారు. ఆయా కార్పొరేషన్లలో చేపట్టాల్సి అభివృద్ధి కార్యక్రమాలు, టిడ్కో ఇళ్లపై చర్చించారు. నగరాల్లో పార్కులు, సెంట్రల్ డివైడర్లు, రోడ్ల గుంతలు, డ్రెయిన్లలో పూడిక తొలగింపుపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. రోడ్లపై సెంట్రల్ డివైడర్లలో ఎలాంటి ఫ్లెక్సీలున్నా వెంటనే తొలగించాలని ఆదేశించారు. వాటి వల్ల ప్రమాదాలు జరుగుతున్నా యన్నారు. వానాకాలం నేపథ్యంలో డయేరియా వంటి అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, టిడ్కో ఇళ్లు, అన్న క్యాంటీన్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కమిషనర్లకు మంత్రి సూచించారు.

# ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. యాదృచ్ఛికంగా జరిగిన చిన్నపాటి ఘటనలను పెద్దవి చేసి చూపుతూ జగన్ రాష్ట్ర ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో 36 మందిని రాజకీయ హత్యలు చేశారని దిల్లీ వేదికగా జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం శాసన మండలిలో ఆమె మాట్లాడుతూ.. హత్యకు గురైన వారి వివరాలను తాము అడిగితే జగన్ ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించారు.ఇటీవల గవర్నరు కలిసినప్పుడు 31 మంది హత్యకు గురయ్యారని చెప్పిన జగన్.. దిల్లీకి వెళ్లిన తర్వాత ఆ సంఖ్య పెంచి దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. "రాష్ట్రంలో ఎక్కడా రాజకీయ హత్యలు జరగట్లేదు. జగన్ చెబుతోన్న వివరాలపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నాం. క్షేత్రస్థాయిలో విచారణ జరిపేందుకు కూడా సిద్ధంగా ఉన్నాం. జగన్ కూడా మాతో పాటు రావాలి. రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. ఐదేళ్లలో పోలీసు వ్యవస్థను జగన్ నిర్వీర్యం చేశారు. పోలీసు వ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నాం"అని అనిత చెప్పారు.

# ఒలింపిక్స్‌కి ఎస్ఆర్ఎం విద్యార్థిని జ్యోతిక

## - 400 మీటర్ల రిలే పరుగులో సత్తా చాటేందుకు రెడీ



**అమరావతి, జులై 28(ఆంధ్రపత్రిక):** ప్రతిష్టాత్మక ఒలింపిక్స్ క్రీడా సంబరానికి ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం విద్యార్థిని దండి జ్యోతిక శ్రీ ఎంపికైంది. శుక్రవారం నుంచి 16 రోజుల పాటు పారిస్ నగరంలో జరిగే ఒలింపిక్స్ పోటీల్లో తన సత్తా చాటేందుకు జ్యోతిక సిద్ధమైంది. ప్రపంచ క్రీడా వేదికపై తెలుగు జాతి కీర్తిని ఇనుమడింపజేసేందుకు భారత జట్టుతో కలిసి పారిస్ పయనమైంది. అమరావతిలో ఉన్న ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో దండి జ్యోతిక శ్రీ ఇటీవలనే ఫస్ట్ ఇయర్ బీఏ కోర్సులో ప్రవేశం పొందింది. భారత్ నుంచి పారిస్ ఒలింపిక్స్‌కు హాజరయ్యే మహిళల రిలే పరుగు పోటీలకు ఎంపిక చేసిన జట్టులో బెర్తు సొంతం చేసుకున్న జ్యోతిక శ్రీ 400 మీటర్ల రిలే పరుగు పోటీల్లో పాల్గొంటుంది. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు పట్టణానికి చెందిన జ్యోతిక శ్రీ ఇప్పటికే భారత్ క్రీడావనిలో అంతర్జాతీయ స్థాయి అథ్లెట్‌గా గుర్తింపు పొందింది. 2021లో ఢిల్లీ కేంద్రంగా జరిగిన ఇండియన్ నేషనల్ క్రీడా పోటీల్లో ఉమెన్స్ (అండర్-23 కేటగిరీ) పరుగు పందెంలో స్వర్ణపతకాన్ని కైవసం చేసుకున్న జ్యోతిక




తొలిసారి భారత్ అథ్లెట్గా రికార్డు నెలకొల్పింది. ఆ తరువాత వరుసగా జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో భారత్ జట్టు తరపున పాల్గొంటూ పతకాలను దక్కించుకుంటుంది. ఆసియా గేమ్స్‌లో స్వర్ణపతకాన్ని దక్కించుకుని తళుక్కున మెరిసిన జ్యోతిక ఇటీవల గోవాలో జరిగిన నేషనల్ గేమ్స్‌తో పాటు జూన్ 12న బెంగళూరు శ్రీకంఠీరవ ఓపెన్ స్టేడియంలో జరిగిన ఇండియన్ గ్రాండ్ ప్రిక్స్ పోటీల్లో స్వర్ణ పతకాలను సొంతం చేసుకుంది. ఒలింపిక్స్ పోటీలకు ఎంపికైన జ్యోతిక శ్రీని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య మనోజ్ కుమార్ అరోరా, స్పోర్ట్ డైరెక్టర్ డాక్టర్ ధీరజ్ పరాశర్లు అభినందించారు. అంతర్జాతీయ క్రీడా వేదికపై మరోసారి తెలుగు జాతి కీర్తి పతాక ఎగరడం ఖాయమని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



## మార్కాపురం మెడికల్ కాలేజీని

# సెంట్రల్ స్కీం క్రింద చేర్చాలి

## పార్లమెంటు సమావేశాల్లో మాగుంట



**విజయవాడ, జూలై 26 (ఆంధ్రపత్రిక):** ప్రస్తుతం జరుగుచున్న పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుచూ వైద్య మౌలికసదుపాయాలు మన సమాజ ఎదుగుదలకు వెన్నెముకని, కనుక క్రొత్త మెడికల్ కాలేజీలు, వైద్యశాలలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అవసరమని తెలిపారు. తదుపరి మాట్లాడుచూ 16-08-2023 తేదీన నేషనల్ మెడికల్ కమిషన్ వారు 10 లక్షల జనాబాకి 100 మెడికల్ సీట్ల పరిమితి విధించినదని, దీని వలన 13 రాష్ట్రాలు క్రొత్త వైద్య కళాశాలలు మరియు అదనపు సీట్లు పొందటానికి అవకాశం కోల్పోతాయని, దక్షిణ భారతదేశంలో ఆంధ్ర, తమిళనాడు, తెలంగాణ మరియు కర్నాటక రాష్ట్రాలు నష్టపోతాయని, కనుక ఎన్ఎంసీ విధించిన పరిమితిని తప్పక సరిచేయాలని కోరారు. దానికి వైద్య శాఖ మంత్రి సమాధానమిస్తూ, దేశంలో 2014లో 387 వైద్య కళాశాలలో 51,348 సీట్లు వుండగా, ప్రస్తుతం దేశంలో 731 వైద్య కళాశాలలో 1,12,112 సీట్లు వున్నాయని, పి.జి. సీట్లకు సంబంధించి 2014లో 31,185 సీట్లు వుండగా, ప్రస్తుతం 72,627 సీట్లు వున్నాయని, నాణ్యమైన వైద్య విద్యను మనం అందించడంతో ప్రపంచదేశాలలో మన డాక్టర్లు పేరుగాంచడం మనకు గర్వకారణమని మరియు ఎన్ఎంసీ విధించిన పరిమితిపై సంబందిత రాష్ట్రాలతో మాట్లాడి తగు నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలియజేశారు. తదుపరి మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుచూ, గత రాష్ట్ర ప్రభుత్వకాలంలో 17 వైద్య కళాశాలలు ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారని, కాని వాటిలో సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీం క్రింద 3 కళాశాలు మాత్రమే తీసుకున్నారని, ఒంగోలు పార్లమెంటు పరిధిలోని మార్కాపురంలో వైద్య కళాశాల నిర్మాణంలో వున్నదని, 2024-25 కేంద్ర బడ్జెట్‌లో ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా ప్రకటించిన దృష్ట్యా ఈ కళాశాలను సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీం క్రిందకు తీసుకరావాలని కోరారు. దానికి మంత్రి సమాధానమిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్ ను ప్రారంభించబోవుచున్నామని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## 4 బృందాలుగా విచారణ చేయిస్తాం

### రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా



**రాయచోటి, జూలై 26 (ఆంధ్రపత్రిక):** అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో దస్త్రాల దహనం కేసులో విచారణ కొనసాగుతోందని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా తెలిపారు. మీడియాతో మాట్లాడారు. 4 బృందాలు విచారణ చేస్తున్నాయని తెలిపారు.

## మరోమారు లోకేశ్

# ఉదారత

### విదేశాల్లో మెడికల్ స్టూడెంట్‌కు వ్యక్తిగత సాయం



**అమరావతి, జూలై 26 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. విదేశాల్లో చదువుతున్న తమ కుమార్తెకు ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నామంటూ ఆ కన్న తండ్రి ప్రజా దర్బార్‌లో వినతి పత్రాన్ని సమర్పించారు. దీనిపై నారా లోకేశ్ వెంటనే స్పందించారు. ఆయన తన వ్యక్తిగత నగదును ఆ విద్యార్థిని చదువు కోసం చెక్కు రూపంలో అందజేశారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని చినకాకానికి చెందిన గండికోట కార్తీక.. ఉజ్బెకిస్థాన్ లోని తాష్కెంట్ మెడికల్ అకాడమీలో మెడిసిన్ జనరల్ ప్రాక్టీషనర్ (ఫిజీషియన్) కోర్సు 4వ సంవత్సరం చదువుతోంది. తమ బిడ్డ చదువుకు సాయం అందించాలంటూ.. ఇటీవల కార్తీక తండ్రి శ్రీనివాసరావు ప్రజాదర్బార్లో వినతిపత్రం అందజేశారు. దీనిపై వెంటనే సంబంధిత విద్యార్థిని వివరాలు తెలుసుకోవాల్సిందిగా తన వ్యక్తిగత సిబ్బందిని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఆ క్రమంలో ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీ నాటికి కార్తీక 4వ ఏడాది ట్యూషన్ ఫీజు చెల్లించి.. కళాశాలకు వెళ్లాల్సి ఉంది. ఇక విదేశీ విద్య పథకానికి ఇంకా కొత్త గైడ్ లైన్స్ రూపొందించలేదు. దాంతో ప్రభుత్వం పరంగా విద్యార్థిని కార్తీకకు నేరుగా సాయం అందించే అవకాశం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో మంత్రి లోకేశ్ స్పందిస్తూ.. కార్తీక ట్యూషన్ ఫీజుకు అవసరమైన రూ.1.43 లక్షలు తన సొంత నిధుల నుంచి సమకూర్చాలంటూ సిబ్బందిని ఆదేశించారు. అందుకు సంబంధించిన చెక్కును మంత్రి లోకేశ్ శుక్రవారం సాయంత్రం ఉండవల్లిలోని తన నివాసంలో విద్యార్థిని కార్తీకకు స్వయంగా అందజేశారు.

# చర్చకు సిద్ధమా?



- అసెంబ్లీకి రా.. చర్చిద్దాం
- ఏపీ అసెంబ్లీలో సీఎం చంద్రబాబు సవాల్
- రాజకీయ కక్షసాధింపు మాకు చేతగాదని వెల్లడి
- వినుకొండ ఘటనలో ఇద్దరు వైసీపీ నేతలే..
- తప్పు చేస్తే మా పార్టీ నేతలనైనా శిక్షిస్తా..
- హత్యలు చేసిన వారిని వదిలి పెట్టం...
- నేరస్తులను నేరస్తులుగానే చూస్తాం..
- రాజకీయ ముసుగులో దాగనివ్వం..
- రైతుల ఆదాయం తగ్గిపోయింది
- సీఎం చంద్రబాబు

**అమరావతి, జూలై 26 (ఆంధ్రపత్రిక):** అసెంబ్లీకి రా.. ప్రతి విషయంపై అసెంబ్లీలో చర్చ పెడదాం' అని మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సీఎం నారా చంద్రబాబు నాయుడు సవాల్ విసిరారు. అసెంబ్లీలో శ్వేతప్రతాలు పెడితే చర్చించడానికి ధైర్యం ఉంటే అసెంబ్లీకి రావాలని జగన్‌కు చంద్రబాబు సవాల్ విసిరారు. రాజకీయ కక్షసాధింపు తనకు ఇష్టం ఉండదని అయితే హత్యలు చేసి తప్పించుకుంటా మంటే ఊరుకోమని చట్ట ప్రకారం శిక్షించి తీరుతామని సీఎం హెచ్చరించారు. 2019-24 మధ్య రాష్ట్రంలో భారీగా జరిగిన ఆర్థిక నిర్వహణ లోపాలపై అసెంబ్లీలో శ్వేతపత్రాన్ని సభ ముందు సీఎం చంద్రబాబు ఉంచారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో ప్రజల తలసరి ఆదాయం పెరగలేదు కానీ వైసీపీ నేతల ఆదాయం వందల వేల లక్షల రెట్లు పెరిగిపోయిందని ఆరోపించారు. ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెడితే.. పాలన మారితే మళ్లీ పీకపై కత్తిపెడతానని పారిశ్రామిక వేత్తలను మాజీ సీఎం జగన్ బయపెడుతున్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు. చివరకు అమర్‌రాజా హైదరాబాద్‌కు వెళ్లిపోయేలా చేశారని మండిపడ్డారు. లూలూ షాపింగ్ మాల్‌ను తాను ఎన్నో ఇబ్బందులు పడి తీసుకువస్తే గత పాలకులు వెళ్లిపోయేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వినుకొండ ఘటనలో ఇద్దరు వైసీపీ నేతలేనని స్పష్టం చేశారు. ఈ కేసులో మొత్తం 36 మంది ఉన్నారని ఆరోపిస్తున్నారని ధైర్యం ఉంటే వారి పేర్లు ఇవ్వాలని అన్నారు. ఎవరైనా తప్పు చేస్తే తమ పార్టీ నేతలైనా శిక్షిస్తామని వార్నింగ్ ఇచ్చారు. హత్యలు చేసిన వారిని వదిలి పెట్టం వడ్డీతో సహ చెల్లిస్తామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. నేరస్తులను నేరస్తులుగానే చూస్తాం.. రాజకీయ ముసుగులో దాగనివ్వం. జగన్ మాట్లాడితే రూ.2 లక్షల 71 వేల కోట్లు బటన్ నొక్కానని అంటారు. మీరు రూ.9 లక్షల 74 వేల కోట్లు అప్పు ఏపీ కోసం తెచ్చానని చెప్పి ఏం చేశారో చెప్పాలి. మద్యపాన నిషేధమని ఎవ్వరు చెప్పారు నేను చెప్పానా మీరు చెప్పారు. మద్యంపై భవిష్యత్తు ఆదాయాన్ని తాకట్టు పెట్టారు. విశాఖ రాజధాని అని చెప్పి అక్కడి ఆస్తులను కూడా తాకట్టు పెట్టారు. మదనపల్లిలో సబ్ కలెక్టర్ ఆఫీసులో 22 ఏ ఫైళు తగలబెడితే అది అగ్ని ప్రమాదం అంటారా..? దాన్ని విచారణ చేయిస్తే తప్పా. మాజీ మంత్రి వివేకాది గుండెపోటు అంటే నమ్మాలా..? చివరకు మీరే చంపారు అంటే ఒప్పుకోవాలా..? తర్వాత ఆదినారాయణ రెడ్డి చంపేశారు అన్నారు. ముచ్చుమర్రిలో తప్పుచేసిన వారిని వదిలి పెట్టమని చూపించాం. రైతుల ఆదాయం తగ్గిపోయింది. దేశంలోనే ఎక్కువ అప్పు ఉన్న రైతులు రాష్ట్రంలో ఉన్నారు. త్వరగా ఆర్థిక వ్యవస్థను రివైవ్ చేస్తాం. ఎమ్మెల్యేలు ఒక రోడ్డు వేసుకోవాలంటే ఇవ్వలేని పరిస్థితి ఏపీలో ఉంది. నేను సీఎంగా ఉన్న నాలుగు టర్మ్‌లలో ఇలాంటి పరిస్థితి లేదు. వైసీపీ పాలనలో వచ్చిందని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వినుకొండ ఘటనలో చంపినవారు ఎవరు? చచ్చిపోయిన వారు ఎవరు? అని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వేడుకలకు స్టేడియంను

# సిద్ధం చేయండి

### జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



**విజయవాడ, జూలై 26 (ఆంధ్రపత్రిక):** 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేం దుకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన తెలిపారు. ఆగస్టు 15వ తేదీన స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న 78వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమానికి చేయవలసిన ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ జి.సృజన, ఏపిఎస్‌పి డిఐజి బి.రాజకుమారి, నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్‌బాబు, మున్సిపల్ కమీషనర్ హెచ్ యం ధ్యాన చంద్రలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీన రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఇంధిరాగాంధీ స్టేడియంలో నిర్వహించనున్నారన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ మాన్యశ్రీ తో పాటు రాష్ట్ర మంత్రులు ఉన్నతాధికారులు వేడుకలలో పాల్గొంటారన్నారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేసేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్, నగరపాలక సంస్థ, రెవెన్యూ, ఆర్అండ్ బి, ట్రాన్స్‌కో, ఫైర్, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ప్రారంభించాలన్నారు.

ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్‌ను క్రియేట్ చేసి స్టేడియంలో చేస్తున్న ఏర్పాట్లను ఎప్పటిక ప్పుడు అప్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏర్పాట్లపై జిల్లా అధికారులకు అప్పగించిన భాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ సృజన తెలిపారు. పరిశీలనలో ఆర్‌డివో బిహెచ్ భవాని శంకర్, డిసిపిలు గౌతమ్ శాలి, ఏబిటిఎస్ ఉదయ రాణి, కె.చక్రవర్తి, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 'కుంకీ' ఏనుగుల కోసం కర్ణాటక ప్రభుత్వంతో

# చర్చిస్తా

### ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్



**విజయవాడ, జూలై 26 (ఆంధ్రపత్రిక):** చిత్తూరు, పార్వతీపురం జిల్లాల్లో ఏనుగులు పంటలను ధ్వంసం చేయడం, జనావాసాల్లోకి రావడం వల్ల ప్రజల్లో ఆందోళన కలుగుతోందని దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అటవీ శాఖ ఉన్నతాధికారులకులకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం సాయంత్రం అటవీ శాఖ ఉన్నతాధికారులతో అరణ్యభవన్ పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏనుగుల వల్ల రైతులకు వస్తున్న సమస్యలను పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు. చిత్తూరు, పార్వతీపురం జిల్లాల నుంచి రైతులు, ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. పొలాల్లోకి, నివాస ప్రాంతాల్లోకి వచ్చే ఏనుగుల గుంపును తిరిగి అడవుల్లోకి పంపించేందుకు అటవీ శాఖ దగ్గర కుంకీ ఏనుగుల కొరత ఉందని అధికారులు తెలిపారు. కర్ణాటకలో కుంకీ ఏనుగులు ఉన్నాయన్నారు. కనీసం అయిదు ఈ తరహా ఏనుగులను కర్ణాటక నుంచి తెచ్చుకోగలిగితే సమస్యను నివారించవచ్చు అన్నారు. పవన్ కళ్యాణ్ స్పందిస్తూ 'స్వయంగా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంతో కుంకీ ఏనుగుల గురించి చర్చిస్తాను. వారికి మన సమస్యను వివరిస్తాను. ఆ రాష్ట్రం నుంచి ఆ తరహా ఏనుగులు తీసుకు వచ్చేందుకు కృషి చేద్దాము' అన్నారు. వన్య ప్రాణులు రాకుండా విద్యుత్ ఫెన్సింగ్ వేసుకొనే విధానాలు విడిచిపెట్టేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అది చట్ట ప్రకారం నేరమని కూడా తెలియచేయాలన్నారు.

## తెదేపా ఎమ్మెల్యేలు

# డిమాండ్



### ప్రకటనల కుంభకోణంపై హౌస్ కమిటీ వేయాలి

**అమరావతి,జూలై 26 (ఆంధ్రపత్రిక):** వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రకటనల కుంభకోణంపై హౌస్ కమిటీ వేయాలని తెదేపా ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, తెనాలి శ్రవణకుమార్, ధూళిపాళ్ల నరేంద్ర, బెందాళం అశోక్ మాట్లాడారు. 2019-24 మధ్య రూ.850 కోట్ల మేర పత్రికల్లో ప్రకటనలకు ఖర్చు చేశారని.. దీనిలో పక్షపాత ధోరణి ఉందని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఏబీసీ (ఆడిట్ బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్స్) నివేదికకు విరుద్ధంగా గత ప్రభుత్వంలో పౌరసంబంధాల శాఖ అధికారులు వ్యవహరించారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి 15 రోజులకు తమకు కావాల్సిన పత్రికలు, మీడియాలో నిబంధనలకు విరుద్ధంగా ప్రకటనలు ఇచ్చి అనుచిత లబ్ధి కలిగించారన్నారు. నాటి సీఎం జగన్ సతీమణి ఆధ్వర్యంలో నడిచిన సాక్షి పత్రికకు పెద్ద ఎత్తున ప్రకటనల డబ్బు చెల్లించారని ఆరోపించారు. అనంతరం సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దీనిపై వివరణ ఇచ్చారు.

సభ్యుల డిమాండ్ మేరకు హౌస్ కమిటీ వేసే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. ఈ అంశంపై స్పీకర్‌తో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. 2019-24 మధ్య ప్రకటనల్లో పక్షపాత ధోరణి వాస్తవమేనని.. దీనిపై విచారణ జరిపిస్తామని వెల్లడించారు. ఒక్క సాక్షి పత్రికకే రూ.400కోట్ల మేర కేటాయించారని మంత్రి తెలిపారు.



## భగవంతుని సేవలో అందరం

# పాలుపంచుకుందాం

### - దాతలను అభినందించిన మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు

**విజయవాడ, జూలై 26 (ఆంధ్రపత్రిక):** సమాజంలో వివిధ వర్గాల వారు భగవంతుని అనుగ్రహం కోసం చేస్తున్న ఆరాధనతో సమానమైన సంతృప్తి లక్షలాది మందికి అన్న ప్రసాదం అందిస్తున్న స్వామివారి నిత్య అన్నదాన పథకానికి కూరగాయలు అందించడంలో కూడా ఉంటుందని మంత్రి కింజరాపు అచ్చంనాయుడు అన్నారు. రాజీవ్ గాంధీ హోల్సేల్ కూరగాయల వర్తక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కరెన్సీ నగర్‌లోని క్యాంపు కార్యాలయం వద్ద నుంచి బయలుదేరిన వాహనానికి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com